తెలంగాణ
# తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం





సోమవారం డిసెంబర్ 29 2025 | సంపుటి :03 | సంచిక :178 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

# విద్య ఒక్కటే అభివృద్ధికి రాజమార్గం:

## కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్



నరసాపురం: విద్య ఒక్కటే అభివృద్ధికి రాజమార్గమని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. మన దేశానికి గుర్తింపు, కీర్తి ప్రతిష్ఠలు తెచ్చే విద్య, క్రీడలపై యువత ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మండలం పెదమైనవానిలంకలో ఆమె పర్యటించారు. స్థానిక ఉన్నత పాఠశాలలో యూనియన్ బ్యాంక్ సహకారంతో ఏర్పాటు చేసిన రూ.18 లక్షల విలువైన కంప్యూటర్లు, సైన్స్ ల్యాబ్ తదితర మౌలిక సదుపాయాలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కేంద్రమంత్రి మాట్లాడారు. తీరప్రాంత యువత ఉన్నత చదువులు చదివి దేశానికి, రాష్ట్రానికి మంచి సేవలు అందించాలని నిర్మలా సీతారామన్ కోరారు. తీర ప్రాంతానికి ఏం కావాలన్నా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని.. విద్యార్థులు బాగా చదవాలని సూచించారు. మంచి ఆలోచనలతో ముందుకెళ్తూ.. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ప్రధాని మోదీ నిర్వహించిన 'మన్‌కీ బాత్' కార్యక్రమాన్ని నిర్మలా సీతారామన్, ఇతర నేతలు, అధికారులు వీక్షించారు.

- **విద్యే కీలకం: అభివృద్ధికి విద్య ఒక్కటే రాజమార్గమని, యువత చదువుతో పాటు క్రీడలపై కూడా ప్రత్యేక దృష్టి సారించి దేశానికి కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని కేంద్ర మంత్రి పిలుపునిచ్చారు.**
- **మౌలిక సదుపాయాల కల్పన: పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మండలం పెదమైనవానిలంక ఉన్నత పాఠశాలలో రూ. 18 లక్షల విలువైన కంప్యూటర్లు, సైన్స్ ల్యాబ్‌లను ఆమె ప్రారంభించారు. వీటికి యూనియన్ బ్యాంక్ ఆర్థిక సహకారం అందించింది.**
- **తీరప్రాంత యువతకు సూచన: తీరప్రాంతం నుండి వచ్చే విద్యార్థులు ఉన్నత చదువులు చదివి దేశానికి, రాష్ట్రానికి సేవ చేయాలని కోరారు. తీరప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని హామీ ఇచ్చారు.**

# 2025లో భారత్

## గర్వించదగిన క్షణాలివే: ప్రధాని మోదీ



'మన్‌కీ బాత్' కార్యక్రమం 129వ ఎపిసోడ్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. ఇందులో భాగంగా 2025లో భారతదేశం గర్వించదగిన క్షణాలను ఆయన గుర్తు చేసుకున్నారు. ఆపరేషన్ సిందూర్ తో భారత్ ప్రపంచ దేశాలకు తన బలాన్ని చూపించిందని.. దేశ భద్రతపట్ల తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనమన్నారు. దేశంలోని ప్రతిపౌరుడికి ఈ ఆపరేషన్ గర్వకారణంగా మారిందన్నారు. 'వందేమాతరం' 150 ఏళ్లు పూర్తి చేసుకున్నప్పుడు కూడా దేశ ప్రజల్లో ఇదే స్ఫూర్తి కనిపించిందని పేర్కొన్నారు. పేజీ 2లో

## జలాంతర్గామిలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రయాణం



దేశ ప్రథమ పౌరురాలు, త్రివిధ దళాల సుప్రీం కమాండర్ ద్రౌపదీ ముర్ము జలాంతర్గామిలో ప్రయాణించారు.

పేజీ 2లో

## అలిపిరి మెట్ల మార్గంలో ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ప్రారంభం



అలిపిరి మెట్లమార్గంలో 7వ మైలు వద్ద ప్రాథమిక చికిత్స కేంద్రాన్ని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు ప్రారంభించారు.

2లో

# నీటిపారుదలశాఖ అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

## శాసనసభ సమావేశాల ముందు కీలక భేటీ



- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, అధికారులు హాజరు
- నదీ జలాల వాటాపై చర్చ
- ఏపీతో జల వివాదాలపై ఆరా
- పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలపై ప్రత్యేక దృష్టి
- ప్రాజెక్టుల పురోగతిపై వివరాల సేకరణ
- గురువారం ప్రజెంటేషన్‌పై చర్చ

హైదరాబాద్: రేపటి నుంచి తెలంగాణలో శాసనసభ సమావేశాలు ప్రారంభంకానున్న నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి నీటిపారుదల శాఖ అంశాలపై సమీక్ష చేపట్టారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, అధికారులు ఈసమీక్షలో పాల్గొన్నారు. నదీ జలాలు, ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై విస్తృతంగా చర్చించారు. నదీ జలాల్లో వాటా, ఏపీతో వివాదాలు, బీఆర్ఎస్ హయాంలో అనుసరించిన విధానాలు, తీసుకున్న నిర?యాలు, తదితర అంశాలపై సీఎం ఆరా తీశారు. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతలకు సంబంధించిన అంశాలపై ప్రత్యేకంగా సమీక్షించారు. సమావేశాల్లో ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చే అవకాశం ఉన్న తరుణంలో అందుకు సంబంధించిన అన్ని అంశాలపై దృష్టి సారించారు. ప్రాజెక్టు ప్రతిపాదించినప్పటి నుంచి పరిణామాలు, బీఆర్ఎస్ హయాంలో నిరయాలు, పురోగతి, గత రెండేళ్లుగా పనులు..

## రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్‌దే అధికారం: మంత్రి కోమటిరెడ్డి



భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ రెండేళ్ల నుంచి ఫాంహౌస్‌లోనే ఉన్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

మిగతాది 2లో

## ప్రియుడి ఇంటి ముందు యువతి మృతదేహంతో కుటుంబ సభ్యుల ఆందోళన



మిగతాది 2లో

## అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్.. ఎర్రవల్లి నుంచి హైదరాబాద్‌కు రాక



హైదరాబాద్: అసెంబ్లీకి హాజరుకావాలని భారాస అధినేత, ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ నిర్ణయించినట్లు సమాచారం. ఈ నెల 29వ తేదీన ప్రారంభమయ్యే సమావేశాలకు తాను వస్తానని.. పేజీ 2లో

## జీహెచ్ఎంసీ పునర్విభజన.. కమిషనరేట్లలోనూ మార్పులు!



2లో

## అసెంబ్లీ సమావేశాలు కనీసం 15 రోజులు నిర్వహించాలి: హరీశ్‌రావు



హైదరాబాద్: శాసనసభను కాంగ్రెస్ భ్రష్టు పట్టించిందని మాజీమంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. భారత రాష్ట్ర సమితి సగటున 32 రోజులు అసెంబ్లీ నడిపితే.. కాంగ్రెస్ సగటున 20 రోజులే సమావేశాలు నిర్వహించిందన్నారు.

పేజీ 2లో

## రాయచోటిని జిల్లా కేంద్రంగా కొనసాగించాలి



2లో

## ఐ-బొమ్మ నిర్వాహకుడు రవి కేసులో కీలక పరిణామం



2లో

# సంపాదకీయం

## జాతికి తలవంపులు తెచ్చే మాటలు

తెలుగు రాష్ట్రాల రాజకీయాలలో హద్దులు చెరిగిపోతున్నాయి. ముతక భాషే వాడుక భాషగా మారింది. ఆయా పార్టీల ముఖ్య నాయకులకు ఒకరి పొడ మరొకరికి గిట్టడం లేదు. పరస్పరం గౌరవించుకునే సంస్కృతి స్థానంలో కక్షలు, కార్పణ్యాలు చోటుచేసుకుంటున్నాయి. అధికారం కోల్పోవడానికి స్వయంకృతాపరాధమే కారణమన్న వాస్తవాన్ని విస్మరించి రాజకీయ ప్రత్యర్థులపై కక్షలు పెంచుకుంటున్నారు. రాష్ట్రాలు విడిపోయి పుష్కర కాలం అవుతున్నా ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని రాజకీయ సమీకరణాలు అక్కడా ఇక్కడా ప్రభావం చూపుతున్నాయి. అయితే ఈ రాజకీయ రొచ్చులో రెండు రాష్ట్రాల ప్రజల సఖ్యత మాత్రం పదిలంగా ఉండటం గమనార్హం! గత ఎన్నికల్లో తెలంగాణలో కేసీఆర్, ఆంధ్రప్రదేశ్‌లో జగన్ అధికారాన్ని కోల్పోయారు. వారు ఇరువురూ అధికారంలో ఉన్నప్పుడు సఖ్యతతో మెలిగారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నాయుడు, తెలంగాణలో రేవంత్‌రెడ్డి అధికారంలో ఉన్నారు. ఈ ఇరువురు నాయకుల మధ్య కూడా సఖ్యత ఉంది. అయితే అధికారం కోల్పోయిన పార్టీలు అసహనంతో రగిలిపోతున్నాయి. ఇటు కేసీఆర్ అండ్ కోకు, అటు జగన్ అండ్ కోకు ఈ ఇద్దరు ముఖ్యమంత్రుల పొడ గిట్టడం లేదు. రాజకీయ ప్రత్యర్థులను ఇబ్బందులపాల్జేయడానికి కేసీఆర్ అండ్ కో%-%జగన్ అండ్ కో ఒకరికొకరు ఆదర్శంగా మెలుగుతుండటం విశేషం. నిన్నటి వరకు ఆంధ్రప్రదేశ్‌లో రాజ్యమేలిన ముతక భాష ఇప్పుడు తెలంగాణలోకి కూడా దిగుమతి అయింది. రప్పా రప్పా నరుకుతామని జగన్‌రెడ్డి మొదలెట్టిన రణన్నినాదాన్ని ఇప్పుడు భారత రాష్ట్ర సమితి నాయకులు కూడా అందిపుచ్చుకున్నారు. ఈ నేపథ్యంలో రెండేళ్లుగా ఫాంహౌజ్‌కే పరిమితమైన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తాజాగా విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని దునుమాడారు. రేవంత్‌రెడ్డి సైతం నేను తక్కువ తిన్నానా అంటూ దుమ్మెత్తిపోశారు. ఆ వెంటనే మాజీ మంత్రి కేటీఆర్ రంగప్రవేశం చేశారు. ఈ క్రమంలో ఈ ముగ్గురూ భాష విషయంలో హద్దులు మీరారు. రెండేళ్లుగా చప్పుడు లేకుండా ఫాంహౌజ్‌కే పరిమితమైన కేసీఆర్ ఇకపై తోలు తీయడానికి తానే స్వయంగా రంగంలోకి దిగబోతున్నట్టు ప్రకటించడం చర్చనీయాంశమైంది. ఉన్నట్టుండి కేసీఆర్ క్రియాశీలం ఎందుకయ్యారంటూ కాంగ్రెస్ నాయకులు ఆరా తీయడం మొదలుపెట్టారు. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును మళ్లీ ముడి సరుకుగా మార్చుకొని తెలంగాణ రాజకీయాలలో తెలంగాణ సెంటిమెంటును రగిలించడానికి కేసీఆర్ ప్రయత్నించడం కూడా చర్చనీయాంశం అవుతోంది. తెలంగాణ ఏర్పడి పన్నెండేళ్లవుతోంది. ఇప్పుడు కూడా తెలంగాణ వాదం పనిచేస్తుందా? తెలంగాణపై బీఆర్‌ఎస్‌కు మాత్రమే హక్కులు ఉన్నాయా? కాంగ్రెస్, బీజేపీలకు హక్కులు లేవా? ఆ పార్టీల నాయకులు తెలంగాణ వారు కాదా? కాంగ్రెస్ కానీ, బీజేపీ కానీ తెలంగాణ హక్కులను పణంగా పెడతాయా? వంటి ప్రశ్నలు సహజంగానే ఉత్పన్నం అవుతాయి. ఉన్నట్టుండి తెలంగాణ రాజకీయాల్లో కేసీఆర్ వేడి పుట్టించడానికి వెనుక ఉన్న కారణాల విషయానికి వద్దాం. జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరిగే వరకు ఎన్నికలు ఎప్పుడు జరిగినా తాము అధికారంలోకి వచ్చినట్టేనని భారత రాష్ట్ర సమితి నాయకులు కలలుకంటూ వచ్చారు. అయితే బీఆర్‌ఎస్ తన సిట్టింగ్ స్థానాన్ని ఈ ఉప ఎన్నికలో కోల్పోయింది. దీంతో బీఆర్‌ఎస్ శ్రేణులు కొంత డీలా పడ్డాయి. గత ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు కూడా రాలేదు. అధికార మార్పిడి జరిగిన తర్వాత వచ్చిన కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. సర్పంచ్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలు సాధించింది. దీంతో తాను మౌనంగా ఫాంహౌజ్‌కే పరిమితమైతే పార్టీ శ్రేణులు నీరసపడతాయని కేసీఆర్ భావించి ఉండవచ్చు. తాను బయటకు రావాలంటే ఏదో ఒక రాజకీయ అంశం కావాలి కనుక, కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను రేవంత్‌రెడ్డి వదులుకోవడానికి సిద్ధపడడం ద్వారా మహబూబ్‌నగర్ జిల్లాకు అన్యాయం చేస్తున్నారని సరికొత్త వివాదాన్ని తెర మీదకు తెచ్చారు. తన గురువైన చంద్రబాబు మెప్పు పొందడానికి రేవంత్‌రెడ్డి మహబూబ్‌నగర్ జిల్లాకు ద్రోహం చేస్తున్నారని కేసీఆర్ అండ్ కో ఆరోపించడం ప్రారంభించారు. తెలంగాణలో బీఆర్‌ఎస్‌కు రాజకీయంగా కష్టం వచ్చినప్పుడల్లా చంద్రబాబును తెర మీదకు తెచ్చి రాజకీయంగా లాభపడటానికి అలవాటు పడిన ఆ పార్టీ పుష్కర కాలం తర్వాత కూడా అదే పంథాను ఎంచుకుంది.

2018లో చంద్రబాబును బూచిగా చూపించి కేసీఆర్ రెండవ పర్యాయం అధికారంలోకి వచ్చారు. 2023 ఎన్నికల్లో ఆ పప్పులు ఉడకకపోగా తెలుగుదేశం పార్టీ ఓటు బ్యాంకు గంపగుత్తగా కాంగ్రెస్‌కు మళ్లింది. తెలంగాణ రాజకీయాల్లో నేరుగా కాలు పెట్టకూడదని చంద్రబాబు నిర్ణయించుకోవడంతో కేసీఆర్‌కు దెబ్బపడింది. దీంతో ఇప్పుడు నీళ్ల విషయంలో చంద్రబాబు, రేవంత్‌రెడ్డి కలిసి తెలంగాణకు, ముఖ్యంగా మహబూబ్‌నగర్ జిల్లాకు అన్యాయం చేస్తున్నారని కొత్త పాట అందుకున్నారు. భౌగోళికంగా తెలంగాణ రాష్ట్రం కర్ణాటక రాష్ట్రానికి దిగువన, ఆంధ్రప్రదేశ్‌కు ఎగువన ఉంది. నీళ్ల విషయంలో అన్యాయం చేస్తే గీస్తే కర్ణాటక చేయగలుగుతుంది. ఆల్మట్టి ప్రాజెక్టు సామర్థ్యాన్ని పెంచుకుంటూ పోతే జూరాల ప్రాజెక్టుకు నీటి ప్రవాహం తగ్గిపోతుంది. అంతే గానీ, దిగువన ఉన్న ఆంధ్రప్రదేశ్ ఏమి నష్టం చేయగలుగుతుంది? ప్రభుత్వాలు కుమ్మక్కయినా తమను కాదని దిగువకు నీటిని తరలించడాన్ని రైతులు సహిస్తారా? ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ వాసి. ఆయన తన సొంత జిల్లాకు ఎందుకు అన్యాయం చేసుకుంటారు? ఏ రాజకీయ నాయకుడైనా సొంత ప్రాంత ప్రయోజనాలను పణంగా పెట్టి రాజకీయాలు చేయరు కదా? చంద్రబాబుతో స్నేహం ఉండడం వల్ల తెలంగాణలో రేవంత్‌రెడ్డికి రాజకీయంగా కొంత ప్రయోజనం చేకూరుతోంది. తెలుగుదేశం పార్టీ ఓటర్లు, అభిమానులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని తమ వాడుగా చూసుకుంటున్నారు. పార్టీలతో నిమిత్తం లేకుండా ఆయనకు మద్దతుగా నిలుస్తున్నారు. చంద్రబాబుతో శత్రుత్వం పెట్టుకోవడం వల్ల తెలంగాణలో తనకు రాజకీయ లబ్ధి చేకూరుతుందని కేసీఆర్ తలపోస్తున్నారు. ఈ క్రమంలోనే చంద్రబాబు%-%రేవంత్ కుమ్మక్కయి తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని కేసీఆర్ కొత్త పల్లవి అందుకున్నారు. ఈ ఆరోపణల్లో హేతుబద్ధత లేకపోయినా ప్రస్తుతానికి ఈ అంశాన్ని రాజకీయంగా వాడుకోవాలని కేసీఆర్ అండ్ కో భావిస్తూ ఉండవచ్చు. ప్రజల్లో సెంటిమెంటును రగిలించడానికి ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో బహిరంగ సభలు పెట్టాలని కేసీఆర్ నిర్ణయించుకున్నట్టుగా ఉంది. రాజకీయంగా ఆయన ఎత్తుగడలను తప్పుబట్టాల్సిన అవసరం లేదు. అయితే సందర్భం ఉన్నా లేకపోయినా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును కేసీఆర్ అవమానించడం ఆశ్చర్యం కలిగిస్తోంది. దీనివల్ల ఆయనకు కలిగే రాజకీయ ప్రయోజనం ఏమిటో తెలియదు! తెలంగాణలో పెట్టుబడులను ఆకర్షించడానికి ఫ్యూచర్ సిటీలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైజింగ్ సమ్మిట్ నిర్వహించడాన్ని ఎగతాళి చేస్తూనే, ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు కూడా ఇలాగే చేసి వంటవాళ్లతో ఒప్పందాలు చేసుకున్నారని అవమానకరంగా కేసీఆర్ మాట్లాడారు.

కేసీఆర్ తన గురించి తాను అధికంగా ఊహించుకుంటారు. ఆ క్రమంలోనే తెలంగాణలోనే కాకుండా జాతీయ రాజకీయాల్లో కూడా చక్రం తిప్పాలనుకొని తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్ర సమితిగా మార్చి గత ఎన్నికల్లో సొంత రాష్ట్రంలోనే బోల్తా పడ్డారు. ఊహించని పరాభవంతో కుంగిపోయిన కేసీఆర్, మరోవైపు తాను ద్వేషించే రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడాన్ని జీర్ణించుకోలేకపోయారు. ఈ కారణంగానే తెలంగాణ రాజకీయాల్లో కూడా ఆంధ్రప్రదేశ్‌లో వలె విద్వేష రాజకీయాలు చోటుచేసుకుంటున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ద్వేషించడానికి కారణం ఉంది. అవినీతి కేసులలో తాను జైలు జీవితం గడపాల్సి రావడానికి చంద్రబాబు కారణమని జగన్‌రెడ్డి బలంగా నమ్ముతున్నారు. అందుకే ఆయనకు చంద్రబాబు పొడ గిట్టదు. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్‌తో చేతులు కలిపి తనను ఓడించడానికి ప్రయత్నించారన్న కోపం చంద్రబాబుపై కేసీఆర్‌కు ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 1999 ఎన్నికల తర్వాత తనను మంత్రివర్గంలోకి తీసుకోనందుకు చంద్రబాబుపై కేసీఆర్‌కు కోపం ఉండేది. అప్పటి నుంచే వారిద్దరికీ చెడింది.

## రాయచోటిని జిల్లా కేంద్రంగా కొనసాగించాలి

మొదటి పేజీ తరువాయి

రాయచోటి: అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటిని కొనసాగించాలని కోరుతూ రాయచోటిలో ఆదివారం జేఏసీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళనలు కొనసాగించారు. పట్టణంలోని నేతాజీ కూడలిలో కర్నూలు -చిత్తూరు జాతీయ రహదారిపై బైఠాయించి రాయచోటిని జిల్లా కేంద్రంగా కొనసాగించాలి.. 'మదనపల్లె వద్దు%-%రాయచోటి ముద్దు' అంటూ నినాదాలతో హోరెత్తించారు. అనంతరం పట్టణంలోని పురవీధుల్లో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, వ్యాపార, విద్యాసంస్థల సంఘాలు, యువత పెద్ద ఎత్తున రహదారుల పైకి వచ్చి ఆందోళన కొనసాగించారు. వ్యాపారస్థులు స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేసి బంద్ పాటించారు. రాయచోటి అభివృద్ధి చెందుతున్న సమయంలో జిల్లా కేంద్రాన్ని తొలగించి మరో ప్రాంతానికి తరలించే ప్రయత్నం చేయడం ఈ ప్రాంత ప్రజల మనోభావాలను దెబ్బతీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పునరాలోచన చేయకపోతే ఆందోళన, నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తామని వెల్లడించారు.

## జీహెచ్ఎంసీ పునర్విభజన.. కమిషనరేట్లలోనూ మార్పులు!

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: జీహెచ్ఎంసీ పునర్విభజన నేపథ్యంలో పోలీస్ కమిషనరేట్లలోనూ మార్పులు జరిగే సూచనలు ఉన్నాయి. మూడు కమిషనరేట్లను 12 జోన్‌లుగా విభజించాలనే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌లో 6, సైబరాబాద్‌లో 3, రాచకొండ కమిషనరేట్ పరిధిలో 3 జోన్‌లను ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. హైదరాబాద్ కమిషనరేట్‌లో శంషాబాద్, రాజేంద్రనగర్ జోన్‌లు కలిసే అవకాశముంది. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ సైతం దాని పరిధిలోకే తీసుకురానున్నట్లు తెలుస్తోంది.

### ఐ-బొమ్మ నిర్వాహకుడు రవి కేసులో కీలక పరిణామం

హైదరాబాద్: ఐ-బొమ్మ నిర్వాహకుడు ఇమంది రవి కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ప్రహ్లాద్ వెల్లేల పేరుతో రవి.. పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ తీసుకున్నాడు. అతను తన రూమ్‌మేట్ అని గతంలో పోలీసు విచారణ సందర్భంగా చెప్పాడు. దీంతో బెంగళూరు నుంచి ప్రహ్లాద్‌ను పిలిపించిన పోలీసులు.. కస్టడీలో ఉన్న ఇమంది రవి ఎదుటే అతన్ని విచారించారు. "ఇమంది రవి ఎవరో నాకు తెలియదు. నా పేరుతో రవి పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ తీసుకున్నట్టు తెలిసి షాక్ అయ్యా" అని ప్రహ్లాద్ పోలీసులకు చెప్పినట్టు సమాచారం. ప్రస్తుతం అతను బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు. ప్రహ్లాద్ డాక్యుమెంట్లు ఇమంది రవి దొంగిలించినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. రేపటితో ఇమంది రవి పోలీసు కస్టడీ ముగియనుంది.

## సుపరిపాలనకు రామరాజ్యమే బెంచ్ మార్క్

భారత్‌లో ఆధ్యాత్మిక కేంద్రంగా అయోధ్య రామాలయం మారిందని అన్నారు. ఆలయ నిర్మాణంతో పాటు యూపీలో సుపరిపాలన అందిస్తున్న యోగీ ఆదిత్య నాథ్ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారు. దేశంలోని ఇతర దేవాలయాలకు అయోధ్య రామాలయం మార్గదర్శకంగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. సాంకేతికంగా ముందుడుగు వేస్తున్న భారత్‌ను ఎవరూ



నిలువరించలేరని స్పష్టం చేశారు. 2047 వికసిత్ భారత్ లక్ష్యంలో యూపీ, బీహార్‌లు కూడా కీలక పాత్ర పోషించాలని అన్నారు. శ్రీ రాముడి దర్శనం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్‌లో స్పందించారు. 'శ్రీ రాముడు పాటించిన విలువలు కాలానికి అతీతంగా ఎప్పుడూ స్ఫూర్తినిస్తుంటాయి. రాముడు పాటించిన విలువలు సుపరిపాలనకు నిరంతరం మార్గదర్శంగా నిలుస్తాయి. అయోధ్యలో శ్రీరామ దర్శనం నాకు నూతన శక్తిని ఇచ్చింది' అని ఎక్స్‌లో పేర్కొన్నారు.

## రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్‌దే అధికారం: మంత్రి కోమటిరెడ్డి

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ రెండేళ్ల నుంచి ఫాంహౌస్‌లోనే ఉన్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పంచాయతీ ఎన్నికల్లో ఆ పార్టీకి ఎక్కువ సీట్లు రాలేదని చెప్పారు. ఆ పార్టీ హయాంలో పేదలకు ఇళ్లు ఇవ్వలేదన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ సహకారంతోనే భాజపాకు 8 స్థానాలు వచ్చాయని చెప్పారు. ఉపాధిహామీ పథకానికి గాంధీ పేరు తొలగించడం దారుణమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని.. రాహుల్ ప్రధాని అవుతారన్నారు. రాహుల్ ప్రధాని కాగానే ఉపాధి హామీకి మళ్లీ గాంధీజీ పేరు పెడతామని చెప్పారు.

## అసెంబ్లీ సమావేశాలు కనీసం 15 రోజులు నిర్వహించాలి: హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి

"సభ నడిపేందుకు ప్రభుత్వం జంకుతోంది. మేం ఇచ్చిన అజెండాను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోదు. సభను కాంగ్రెస్ నిర్వీర్యం చేస్తోంది. ఎన్ని రోజులైనా సభ నడుపుతామని.. చివరికి ఒక్క రోజుతో ముగిస్తారు. కనీసం 15రోజులైనా అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాం. శాసనసభా వ్యవహారాల మంత్రిగా శ్రీధర్‌బాబు విఫలమయ్యారు. రెండేళ్లు దాటినా.. అసెంబ్లీలో ఒక్క హౌస్ కమిటీ వేయలేదు" అని హరీశ్‌రావు విమర్శించారు.

## 2025లో భారత్ గర్వించదగిన క్షణాలివే: ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాయి

క్రీడల పరంగా కూడా ఈ ఏడాది చిరస్మరణీయమని మోదీ పేర్కొన్నారు. 12 ఏళ్ల తర్వాత టీమ్‌ఇండియా పురుషుల క్రికెట్ జట్టు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని సొంతం చేసుకుందని.. మహిళల క్రికెట్ జట్టు మొదటిసారి వన్డే ప్రపంచ కప్‌ను గెలుచుకుందన్నారు. మహిళల అంధుల జట్టు టీ20 ప్రపంచ కప్‌ను గెలుచుకొని చరిత్ర సృష్టించిందని గుర్తు చేసుకున్నారు. అంతరిక్ష రంగంలోనూ ఈ ఏడాది భారత్ తన ప్రతిభను చాటుకుందని అన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్న తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించిన శుభాన్షు శుక్లాను ప్రశంసించారు.

ఆరెస్సెస్‌కు దిగ్విజయ్ సింగ్ ప్రశంసలు

కోట్ల మంది పాల్గొన్న మహా కుంభమేళా ను భారత్ దిగ్విజయంగా నిర్వహించి, ప్రపంచ దేశాలను ఆశ్చర్యపరిచిందని మోదీ పేర్కొన్నారు. అయోధ్య రామాలయంలో జరిగిన ధ్వజారోహణ కార్యక్రమం ప్రతి హిందువు గర్వపడేలా చేసిందని అభిప్రాయపడ్డారు. ఈ ఏడాదిలో ప్రభుత్వం చేపట్టిన అనేక పథకాలు, ఇతర విషయాలను గుర్తు చేసుకున్నారు. 2025లో దేశ ప్రజలు ఏ విధంగా ఐక్యతతో, సామరస్యంగా ఉన్నారో అదే విధంగా కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టాలని పిలుపునిచ్చారు. నూతన సంవత్సరంలో దేశాభివృద్ధి కోసం తమ ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు.

మోదీ నోట నరసాపురం లేస్ క్రాఫ్ట్ మాట..

మన్‌కీబాత్‌లో ప్రధాని మాట్లాడుతూ నరసాపురం లేస్ క్రాఫ్ట్ గురించి ప్రస్తావించారు. ప్రస్తుత మార్కెట్‌లో ఆంధ్రప్రదేశ్‌లోని నరసాపురం లేస్ క్రాఫ్ట్ చర్చనీయాంశంగా మారిందన్నారు. తరతరాల నుంచి మహిళలే ఈ అరుదైన కళను కాపాడుతూ వస్తున్నారన్నారు. ఏపీ ప్రభుత్వం నాబార్డ్‌తో కలిసి లేస్ క్రాఫ్ట్ కళాకారులకు కొత్త డిజైన్లు, నైపుణ్యాలు నేర్పిస్తోందని.. ప్రస్తుతం దీని మార్కెట్ వేగంగా విస్తరిస్తోందన్నారు. ప్రభుత్వ మద్దతుతో నరసాపురం ప్రజలు ఈ కళకు కొత్త హంగులను చేర్చి ముందుకు తీసుకెళు తున్నారని ప్రశంసించారు. లక్షలమంది మహిళలు ఉపాధి పొందుతున్న ఈ కళకు జీఐ గుర్తింపు కూడా ఉందన్నారు.

## జలాంతర్గామిలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రయాణం

మొదటి పేజీ తరువాయి

దేశ ప్రథమ పౌరురాలు, త్రివిధ దళాల సుప్రీం కమాండర్ ద్రౌపదీ ముర్ము జలాంతర్గామిలో ప్రయాణించారు. కర్ణాటకలోని కార్వార్ నౌకాదళ స్థావరం నుంచి కల్వరి శ్రేణి జలాంతర్గామి ఐఎన్ఎస్ వాఘ్‌షీర్‌లో ఆమె బయలుదేరారు. రాష్ట్రపతి వెంట నౌకాదళాధిపతి అడ్మిరల్ దినేష్ కె.త్రిపాఠి ఉన్నారు. కల్వరి క్లాస్ జలాంతర్గామిలో రాష్ట్రపతి ముర్ము (%ఐతీశీబజుఖుఐఆ వీబఅతీఎబ%) ప్రయాణించడం ఇదే తొలిసారి. గతంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం కల్వరి శ్రేణి సబ్‌మెరైన్‌లో ప్రయాణించారు.

## అలిపిరి మెట్ల మార్గంలో ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ప్రారంభం

మొదటి పేజీ తరువాయి

తిరుమల: అలిపిరి మెట్లమార్గంలో 7వ మైలు వద్ద ప్రాథమిక చికిత్స కేంద్రాన్ని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీవారి దర్శనానికి మెట్ల మార్గంలో వచ్చే భక్తుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని దీన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీని ద్వారా త్వరితగతిన వైద్య సేవలు అందుతాయని చెప్పారు. అనారోగ్యానికి గురై అత్యవసర పరిస్థితులు వచ్చినపుడు ఈ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

తితిదే, అపోలో వైద్యులతో పాటు శిక్షణ పొందిన పారామెడికల్ బృందం సేవలందిస్తుందని బీఆర్ నాయుడు తెలిపారు. ఈసీజీ యంత్రం, ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్, నెబ్యులైజర్‌తో పాటు మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, అదనపు ఈవో వెంకయ్యచౌదరీ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్.. ఎర్రవల్లి నుంచి హైదరాబాద్‌కు రాక

మొదటి పేజీ తరువాయి

అధికార పక్షం ఎలాంటి ఎజెండాను ఖరారు చేస్తుందో చూసి ముందుకు వెళదామని పార్టీ నేతలతో పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఈక్రమంలో ఆదివారం సాయంత్రం ఎర్రవల్లిలోని ఫాంహౌస్ నుంచి హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని తన నివాసానికి చేరుకున్నారు.పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు అంశంపై అటు అసెంబ్లీ సమావేశాల్లో, ఆ తర్వాత క్షేత్రస్థాయిలో బలంగా పోరాటం చేస్తామని కేసీఆర్ ఇప్పటికే ప్రకటించారు. కేసీఆర్ ఇటీవల మీడియా సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన విమర్శలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా దీటుగా బదులిచ్చారు. తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు. దీంతో.. భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్ పార్టీల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో సోమవారం నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాలు హాట్ హాట్‌గా ఉండే అవకాశముందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

## ప్రియుడి ఇంటి ముందు యువతి మృతదేహంతో కుటుంబ సభ్యుల ఆందోళన

మొదటి పేజీ తరువాయి

కల్హేర్: ప్రియుడి ఇంటి ముందు యువతి మృతదేహంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగిన ఘటన సంగారెడ్డి జిల్లా నిజాంపేట్ మండలం మాణిక్‌నాయక్ తండాలో శనివారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సిర్గాపూర్ మండలం కడపల్ విఠల్‌నాయక్ తండాకు చెందిన వడితే కావేరి (23), నిజాంపేట్ మండలంలోని మాణిక్ నాయక్ తండాకు చెందిన సభావత్ శ్రీకాంత్ ప్రేమించుకున్నారు. ఈ విషయాన్ని ఇరువురూ తమ కుటుంబ సభ్యులకు తెలియపరిచారు. తమకు వివాహం జరిపించాలని కోరారు. కుటుంబ సభ్యులు నిరాకరించడంతో సొంత గ్రామాలను వీడి హైదరాబాద్ వెళ్లి ఎల్బీనగర్‌లో సహజీవనం ప్రారంభించారు. వారిద్దరి మధ్య విభేదాలు రావడంతో వడితే కావేరి ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది.

ప్రియుడే హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించాడని యువతి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని శనివారం రాత్రి ఇంటికి తీసుకువెళ్లే క్రమంలో శ్రీకాంత్ ఇంటి ముందు ఉంచి యువతి బంధువులు ఆందోళన చేపట్టారు. యువతి, యువకుడి కుటుంబాల మధ్య రాజీ కుదిర్చేందుకు పెద్ద మనుషులు యత్నిస్తున్నట్లు సమాచారం. గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో కల్హేర్ పోలీసులు ప్రత్యేక బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# కడ్తాల్ మహేశ్వర మహా పిరమిడ్‌లో...
# కన్నులపండువగా పత్రీజీ ధ్యాన మహాయాగం..

### ఎనిమిది రకాల మానవులు ఉంటారు- బ్రహ్మర్షి పత్రీజీ



**తెలుగు వెలుగు, హైదరాబాద్, డిసెంబర్ 28:** మనుషులో ఎనిమిది స్థితులుంటాయని బ్రహ్మర్షి పత్రీజీ వీడియో సందేశంలో తెలిపారు. మొదటిదైన మూలధార స్థితిలో ఉన్నవారికి ఎలాంటి జీవిత లక్ష్యం ఉండదన్నారు. రెండవది స్వాధిష్ఠానం స్థితిలో ఉన్నవారు నేను గొప్పవాడిని అనే అహంకారం కలిగి ఉంటారని, మూడోవదైన మణిపూరక స్థితిలో గల వారు పైన పటారం లోన లోటారం అనే విధంగా ఉంటారని, నాలుగోదైన అనాహతచక్రంలో ఉన్నవారు ముని లాగా మౌనంగా ఉంటారని, ఐదవదైన విశుద్ద చక్రంలో ధ్యానయోగిలా ఉంటారని, ఆరోవ స్థితి అయిన ఆజ్ఞాచక్రంలో ఉన్నవారి మాటే వేదమవుతుందని చెప్పారు. అలాగే ఏడవదైన సహస్రార స్థితిలో ఉన్నవారు సేవా భావం కల్గివుంటారని, ఏదైన కాని, ఉంటే ఉండని, పోతేపోని అనే వారు ఎనిమిదవ స్థితిలో ఉండేవారని, వారే పిరమిడ్ మాస్టర్లని స్పష్టం చేసారు .మరో సందేశంలో ఏది నిత్యమో ఆదే సత్యమని, మనం దేని వెంబడి పరిగెడుతున్నామో తెలుసుకోవాలన్నారు. ఆత్మ, చైతన్యం మాత్రమే నిత్యం అని స్పష్టం చేసారు.

**ప్రాచీనకాలం నుంచి ఆనాపానసతి ఉంది- డాక్టర్ యుగందర్**

ప్రాచీన కాలం నుంచి ఆనాపానసతి ఉందని, వేదాల్లో, ఉపనిషత్తులో కూడా చెప్పబడిందని డాక్టర్ యుగేందర్ తెలిపారు. అదేవిధంగా గౌతమి బుద్ధుడు , ఓషో లాంటి వారు కూడా ఆనాపానసతి గురించి తెలియజేసారని చెప్పారు. మనసు అస్తవ్యస్తంగా ఉన్నప్పుడు శ్వాస ఒక రకంగా ఉంటుందని, కళ్ళు మూసుకుంటే అనేక రకాలుగా ఉంటుందని చెప్పారు. శ్రవణం కూడ ధ్యానమే అని స్పష్టం చేసారు. ఎలాంటి ప్రయత్నం లేకుండా శ్వాస ఎలా ఉంటే ఆలానే గమనించాలని సూచించారు .ఉచ్ఛ్వాస నిచ్ఛ్వాస లో నిచ్ఛ్వాస ఎంతో ముఖ్యమైనదని, నిచ్ఛ్వాసలో చివరి క్షణం మరింత ముఖ్యమైనదని తెలిపారు. ఈ స్థితి లో శ్వాస శక్తి లాగా మారుతుందని, ఆతర్వాత చైతన్యగా మారి మూలచైతన్యంలోకి వెళుతుందని చెప్పారు. ఈ సమయంలో మన ఆలోచనలు, మన భావోద్వేగాల పరిశుద్ధి జరుగుతోందని, పరిశుద్ధి జరిగిన తర్వాత జరిగేదానిని నిర్వాణ అంటారని తెలిపారు .అనాపానసతిని వేదాల్లో ప్రాణప్రాణి స్మృతి అంటారని వెల్లడించారు. ధ్యాస అతి ముఖ్యమైనదని, దృష్టి నుంచి ధ్యాస తయారవుతుందని నిర్మలంగా, తదేకంగా, దయగా చిన్నపిల్లాడిలా ధ్యాసపై దృష్టి పెట్టాలని సూచించారు. ధ్యాన శ్వాస, ధ్యాస, ధారణ, ధ్యానంతో ధ్యాన స్థితిలోకి వెళుతామని, ధ్యానస్థితి అంటే ఆత్మస్థితి అని, ఈ స్థితిని అనుభవించాలంటే 8 పద్ధతులను ఆచరించాల్సి ఉంటుందని చెప్పారు.



ప్రతీజీ ధ్యాన మహాయాగంలో ప్రతి రోజు ప్రదర్శిస్తున్న రూరల్ మాస్టర్ల ఏవీలు ధ్యానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఇందులో భాగంగా అనకాపల్లి జిల్లా పూడిమడక గ్రామానికి చెందిన పిరమిడ్ మాస్టర్ సన్యాసిరావు ఏవీ ధ్యానులకు ఎంతో ప్రేరణనిచ్చింది. ఈ సందర్భంగా సన్యాసిరావు మాట్లాడుతూ తాను ట్రైన్ లో షిరిడి వెళుతుండగా చదివిన పుస్తకం తన జీవితాన్నే మార్చివేసిందని చెప్పారు. ధ్యాన మార్గంలోకి రాకముందు చనిపోదామనుకున్న తాను ధ్యానమార్గంలోకి వచ్చిన తర్వాత తన జీవితం ఎంతో ఆనందదాయకంగా మారిందని చెప్పారు. అయితే తమది మత్స్యకారుల గ్రామమని, అక్కడ మగవాళ్లు విపరీతంగా మద్యం తాగి ఆడవాళ్లను హింసించేవారని, దీంతో తన గ్రామస్తుల్లో మార్పు తీసుకొచ్చేందుకు గ్రామంలో తన ఇంటిముందే ధ్యాన మందిరాన్ని నిర్మించి ధ్యాన ప్రచారం మొదలుపెట్టానని చెప్పారు. ఎన్ని ఆటుపోట్లు ఎదురైన భయపడకుండా ధ్యానం, శాకాహార ప్రచారం చేస్తున్నానని తెలిపారు. పూడిమడక గ్రామాన్ని ప్రతి పిరమిడ్ మాస్టర్ సందర్శించాలని ఆహ్వానించారు

**స్త్రీయే వెలుగు అంశం**

పత్రీజీ ధ్యాన మహాయాగంలో ఏడవ రోజు నిర్వహించిన జ్ఞాన సభ కార్యక్రమంలో "స్త్రీయే వెలుగు" అనే అంశం గురించి చర్చాకార్యక్రమం జరిగింది. ఇందులో ధ్యాన జగత్ మాసపత్రిక చీఫ్ ఎడిటర్ స్వర్ణలత,
సేత్ కౌన్సిలర్ శ్రీనివాసరావు, సీనియర్ మాస్టర్ సురేష్, పత్రీజీ వెజిటేరియన్ మూమెంట్ ఫౌండర్ సుమంగళి, స్పిరిచ్యువల్ న్యూ ఏజీ సైన్స్ మాగజైన్ మేనేజింగ్ ఎడిటర్ సృజన, సీనియర్ మాస్టర్ శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ స్వర్ణలత మాట్లాడుతూ స్త్రీ తత్వం, ప్రతి మనిషిలో ఉంటుందని తెలిపారు. స్త్రీ తత్వం అంటే సహనం, అవగాహన, త్యాగం, ఒర్పు, మృదుతత్వం వంటి లక్షణాలను కలిగివుంటారని చెప్పారు. మాస్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ స్త్రీ ఇద్దరికి తల్లి అవుతుందని, స్త్రీ నుంచే కుటుంబానికి శక్తి అందుతుందని చెప్పారు. మాస్టర్ సురేష్ మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలు అన్నీ చేయగల సమర్థులన్నారు. సృష్టిలో ఉన్నవన్నీ కూడా ఓ స్త్రీలో ఉండడం వలన స్త్రీని సృష్టితో పొలుస్తారని మాస్టర్ సృజన వెల్లడించారు. ధ్యానం ద్వారా స్త్రీ తత్వం తెలుసుకుంటామని చెప్పారు. సాధారణ మహిళగా ఉన్న తాను ధ్యానం ద్వారానే నేడు పలు ప్రాంతాల్లో తిరిగుతూ ధ్యానం, శాకాహారం ప్రచారం చేయగల్గుతున్నానని మాస్టర్ సుమంగళ తెలిపారు.

## ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి సమావేశం..

**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, డిసెంబర్ 28**

నగరం లోని సూర్య లోక్ కంప్లెక్స్ లో ఆదివారం ఎరుకల హక్కుల పోరాట సమితి జనరల్ బాడీ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా జాతీయ అధ్యక్షులు వలిగి ప్రభాకర్ ఎరుకల పాల్గొన్నారు. దేవరయ సాయిలు రాష్ట్ర అధ్యక్షులు, మానుపాటి కృష్ణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మానుపాటి రవి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా రాష్ట్ర పూర్తి కమిటీని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. కమిటీ ప్రతినిధులు ఎరుకల సమాజం కోసం, ఎరుకల హక్కుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో సంఘాన్ని బలోపేతం చేసి ఎరుకల ప్రజలకు సామాజిక, ఆర్థిక, రాజకీయంగా, ఎరుకల ప్రజలు ఎదగటానికి కృషి చేయాలని జాతీయ అధ్యక్షులు వలిగి ప్రభాకర్ ఎరుకల సూచించారు . ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు దేవరయ సాయిలు మాట్లాడుతూ.. ఎరుకల ప్రజలకు ప్రభుత్వం ప్రత్యేక స్కీములు ప్రవేశపెట్టాలని గత ప్రభుత్వం ఎరుకల వారికి ఉన్నటువంటి స్కీములను ఎత్తివేయడం జరిగింది ఎరుకల ప్రజల చైతన్యం కోసం ఎరుకల హక్కుల పోరాట సమితి నిరంతరం పనిచేస్తుందని పేర్కొన్నారు. మానుపాటి కృష్ణయ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎరుకల ప్రజల చైతన్యం కోసం ఎరుకల హక్కుల కోసం ఎరుకల హక్కుల పోరాట సమితి పనిచేస్తుందని, అలాగే ప్రభుత్వం ఎరుకల వారికి ప్రత్యేక నిధులు కేటాయించాలని ఎరుకల అభివృద్ధి కోసం ఏకలవ్య కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేయాలని



తెలిపారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానుపాటి రవి మాట్లాడుతూ.. ఎరుకల ప్రజల కోసం ప్రభుత్వం వెంటనే ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఎరుకల విద్యార్థులకు స్కాలర్షిప్లు పెంచాలని ఏకలవ్య కార్పొరేషన్ ద్వారానే ఎరుకలలకు అభివృద్ధి జరుగుతుందని ఎరుకలకు పది లక్షల వరకు బ్యాంకుల పోచకత్తు లేకుండా రుణాలు మంజూరు చేయాలని గతంలో ఉన్నటువంటి స్కీములను పునరుద్ధరించి ఎరుకల అభివృద్ధి కోసం ప్రభుత్వం పనిచేయాలని అలాగే ఎరుకల ఎరుకల విద్యార్థులకు విదేశీ విద్యా గురించి అవగాహన కల్పించి వారితో ప్రత్యేక శిక్షణ తరగతులు ప్రభుత్వం ఏర్పాటు చేయాలని రాజకీయ రంగాలలో ఎరుకల ప్రజలకు చాలా అన్యాయం జరుగుతుంది ప్రభుత్వం మైదాన ప్రాంత ఎరుకల సామాజిక వర్గానికి రిజర్వేషన్ అందే విధంగా రిజర్వేషన్ల తీసుకువచ్చి మైదాన ప్రాంతానికి సీట్లు కేటాయించాలని సందర్భంగా తెలియజేశారు. గ్రామపంచాయతీ ఎలక్షన్లో ఎరుకల ప్రజలకు చాలా అన్యాయం జరిగిందని ఇకనైనా ఎంపీటీసీ జెడ్పిటిసి స్థానాలలో ఎరుకల ప్రజల జనాభా ఉన్న ప్రదేశాలలో రిజర్వేషన్ కల్పించి రాజకీయ అభివృద్ధి కోసం ప్రభుత్వం పాలుపంచు కోవాలని కోరారు ఎరుకల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు వలిగి ప్రభాకర్ మార్గదర్శకంలో కమిటీ పూర్తిగా పనిచేస్తుందని కమిటీకి సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ.. ప్రజల కోసం నిరంతరం పోరాటం చేస్తామని పేర్కొన్నారు .జాతీయ అధ్యక్షులు వలిగి ప్రభాకర్, దేవరాయ సాయిలు మానుపాటి కృష్ణ మానుపాటి రవి దాసరి కిషన్ ఎరుకల నూతన కమిటీని పేర్కొనడం జరిగింది ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వోల్గుమన్ బలరాం వజ్జగిరి అంజయ్య వెలుగు వెంకట్ బిజిలి శ్రీనివాస్ రుద్రాక్ష భాస్కర్ మానుపాటి బుచ్చయ్య బిజిలి శ్రీనివాస్ బిజిలి శ్యామ్ బిజిలి దేవేందర్ కట్ట రాజు అంగడి ధనుంజయ్ సునీత్ రాజేశం ఉమ్మడి వరంగల్ ఉమ్మడి నల్గొండ ఉమ్మడి మహబూబ్నగర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాల నుండి మరికొంతమందిని నియమించడం జరిగినది నియమించిన కమిటీ జాతీయ కమిటీ సభ్యులకు రాష్ట్ర కమిటీ సభ్యులకు జిల్లా కమిటీ మండల కమిటీ సభ్యులకు సభ్యులకు ఎరుకల నాయకులకు కుర్రు ప్రజలకు మహిళా నాయకులకు ధన్యవాదాలు జై భీ%శీ%లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఎరుకల ఉద్యోగుల సమాఖ్య జాతీయ అధ్యక్షులు దాసరి కిషన్ ఎరుకల ఎరుకల మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు బొలుగుల భాగ్య ప్రధాన కార్యదర్శి రజిత ఎరుకల ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కూతాడి నరసింహా ఎరుకల నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## వివేకానంద నగర్ శ్రీ అయ్యప్ప దేవాలయంలో మూడవరోజు ఘనంగా వార్షికోత్సవ వేడుకలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



కూకట్‌పల్లి వివేకానంద నగర్ కాలనీలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో 34వ వార్షికోత్సవ మండల పూజల సందర్భంగా మూడవ రోజు ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో అత్యంత ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ వద్దేపల్లి రాజేశ్వరరావు, వద్దేపల్లి యామిని దంపతులచే వేద స్వస్తి, గవ్యంత పూజలు, అష్టోత్తర శతమాలిక నవ నరసింహ యంత్రారాధన, శ్రీ నవ నరసింహ మహాహోమం, మహా పూర్ణాహుతి, సంప్రోక్షణ, అవభృదస్నానం వంటి విశేష పూజా కార్యక్రమాలు వేదమంత్రోచ్చారణల మధ్య ఘనంగా జరిగాయి.

అనంతరం పూజలు నిర్వహించిన పండితులకు సన్మానం చేయగా, పండితులు వద్దేపల్లి రాజేశ్వరరావు ని, కుటుంబ సభ్యులను మహాదాశీర్వచనములతో దీవించారు.

ఈ పూజా కార్యక్రమంలో కాలనీవాసులు, ఆలయ పరిసర ప్రాంతాల ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలకు పాత్రులయ్యారు.

## పి జె ఆర్ కు నివాళులర్పించిన టిపిసిసి ఉపాధ్యక్షులు నవాబ్ ముజాహిద్ అలంఖాన్

**తెలుగు వెలుగు, ఖైరతాబాద్, డిసెంబర్ 28:**



స్వర్గీయ పి. జనార్దన్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఖైరతాబాద్ సర్కిల్ నందు ఆ మహనీయుని విగ్రహానికి పలువురు నేతలు పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారు, రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారు, మైనారిటీ శాఖ మంత్రివర్యులు మహమ్మద్ అజారుద్దీన్, కార్మిక శాఖ మంత్రివర్యులు వివేక్ వెంకట స్వామి, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ & మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ నవాబ్ ముజాహిద్ అలంఖాన్, సూర్యాపేట ఇన్చార్జ్ రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత, స్థానిక కార్పొరేటర్ విజయ రెడ్డి ఇతర ముఖ్య కాంగ్రెస్ నాయకులు పి.జె.ఆర్ అభిమానులు పాల్గొని ప్రసంగించారు. పీసీసీ అధ్యక్షులు మాట్లాడుతూ పి. జనార్దన్ రెడ్డి గారు గొప్ప నాయకులు, కాంగ్రెస్ పార్టీ నుంచి సీఎల్పీ లీడర్ గా ఖైరతాబాద్ నియోజకవర్గం నుంచి ఐదు సార్లు ఎమ్మెల్యేగా, కార్మిక నాయకుడిగా పేద ప్రజలకు నిరంతరం సేవలందించిన గొప్ప మహా నాయకుడు అని అన్నారు.

## ఇష్టానుసారంగా జిహెచ్‌ఎంసి డిలిమిటేషన్ రాజకీయ పార్టీల అభిప్రాయాలకు విలువలేదా

### - ప్రభుత్వ తీరుపై మండిపడ్డ తలసాని శ్రీనివాసయాదవ్

**తెలుగు వెలుగు హైదరాబాద్,డిసెంబరు29**

జిహెచ్ఎంసిలో డీ లిమిటేషన్ పేరుతో ప్రభుత్వం, అధికారులు ఇష్టానుసారంగా డివిజన్లు ఏర్పాటు చేశారని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాసయాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు, ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకపోవడం బాధాకరమన్నారు. దీనిపై కమిషనర్‌కు ఫిర్యాదు చేసినా, కౌన్సిల్ సమావేశాల్లో అభ్యంతరాలు తెలిపినా పట్టించుకోలేదని విమర్శించారు. హడావుడిగా డివిజన్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎందుకు వచ్చిందో ఎవరికి అర్థం కావడం లేదన్నారు. ఇకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మాటతీరు మార్చుకోవాలని, స్థాయికి తగినట్లు హుందాగా వ్యవహరించాలని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హితవు పలికారు. శనివారం సికింద్రాబాద్‌లోని తహసీల్దార్ కార్యాలయంలో 19 మంది లబ్దిదారులకు షాదీముబారక్ (15), కళ్యాణ లక్ష్మీ (4) ఆర్థిక సాయం చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఆచరణ సాధ్యం కాని అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలు అమలు చేయకుండా వాటిని ఎగ్గొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్లు ఎప్పుడు నిర్మిస్తారని పేదలు అడుగుతున్నారని వీటికి సమాధానాలు చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కార్పొరేటర్లు టి.మహేశ్వరి, దీపికా, తహసీల్దార్ పాండు నాయక్, మాజీ కార్పొరేటర్ అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, హరికృష్ణ, శ్రీనివాస్ గౌడ్, వెంకటేషన్ రాజు పాల్గొన్నారు.

## మృతి చెందిన రామారావు కుటుంబానికి బాసట
## ఫోన్ చేసి పరామర్శించిన సిఎం చంద్రబాబు

**తెలుగు వెలుగు అమరావతి,డిసెంబరు28**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం రాజధాని రైతు దొండపాటి రామారావు కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి పరామర్శించారు.ఈ క్రమంలో కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఎన్-8 రహదారి విషయమై తుళ్లూరులో శుక్రవారం మందడం రైతులతో మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న సమయంలోనే గుండెపోటుతో కుప్పకూలారు రామారావు. ఆస్పత్రికి తరలించేలోపే ఆయన మృతి చెందారు. ఈ క్రమంలోనే సీఎం ఆయన కుటుంబ సభ్యులను ఫోన్‌లో పరామర్శించారు. ప్రభుత్వం అండగా ఉంటుందని రామారావు కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఆ కుటుంబానికి అండగా ఉండాలని మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్‌కు సీఎం చంద్రబాబు సూచించారు.

## సిద్దిపేట జిల్లాలో పులి సంచారం
## అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరిక

**తెలుగు వెలుగు సిద్దిపేట,డిసెంబరు28**

సిద్దిపేట జిల్లాలో పులి సంచారంతో జనం బిక్కుబిక్కుమంటున్నారు. మిరుదొడ్డి మండలం అందె, కొండాపూర్, తొగుట మండలం వరదరాజుపల్లి, గోవర్ధనగిరి ప్రాంతాల్లో పులి సంచరిస్తున్నట్టు అటవీ అధికారులు గుర్తించారు. పాద ముద్రల ఆధారంగా పులి సంచారాన్ని గమనించిన అధికారులు ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యంగా రైతులు, పశువుల కాపరులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. పులి సంచరిస్తున్న విషయం తెలియగానే ఈ ఊళ్లకు పక్కనే ఉన్న గోవర్ధనగిరి, ముత్యంపేట్, మిరుదొడ్డి మండలం అందె, కొండాపూర్ గ్రామస్తులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. పులి సంచరిస్తున్న ప్రాంతాల ప్రజలకు పులి సంచారంపైన ఫారెస్ట్ అధికారి సందీప్ కుమార్ మాట్లాడుతూ.. నిన్న ఇక్కడ పులి కాలి ముద్రలు కనిపిస్తున్నాయని సమాచారం వచ్చిందని.. దీంతో సిద్దిపేట రెంజ్ సిబ్బంది, మా సిబ్బంది అనుమానస్పదమైన స్థలాన్ని వెతకడం జరిగింది. ఇది మన వరదరాజుపల్లి శివారులో ఒక పోలంలో అనుమానస్పదంగా పాదముద్రలు కనిపించాయి. నిన్న రాత్రి నుండి దర్యాప్తు చేయడం జరిగిందని.. దాని కదలికలు ఇక్కడే కనిపించాయని.. మేము మూడు టీంలుగా ఏర్పడి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయడం జరిగిందన్నారు. ఇక్కడి నుంచి సిద్దిపేట మండలం తోర్నాల గ్రామం దిక్కు పోయినట్టు ఉందని అక్కడ కుడా పాద ముద్రలు కనిపిస్తున్నాయని తెలిపారు. పులితో అందరూ జాగ్రత్తగా ఉండాలని రైతులు పొలాల కాడికి వెళ్లేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని తమ జీవాలను సాయంకాలం తమవెంటే ఇంటికి తీసుకరావాలని ఆయన చెప్పారు.

## అన్‌లైన్ గేమ్స్ బారిన మరో యువకుడు బలి

**తెలుగు వెలుగు మేడ్చల్,డిసెంబరు28**

జిల్లాలోని సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఆన్‌లైన్ గేమ్స్‌కు అలవాటుపడ్డ రవీందర్ (24) అనే యువకుడు ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసైన రవీందర్ అందులో పెట్టుబడి పెట్టి మోసపోయాడు. దిక్కుతోచని స్థితిలో ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నాడు. తన మరణానికి ఎవరూ బాధ్యులు కారంటూ వీడియో రికార్డ్ చేశాడు. ఆపై రవీంద్ తన గదిలో ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు.విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని రవీందర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా.. గత కొద్దిరోజులుగా రవీందర్ ఆన్‌లైన్ గేమ్స్ ఆడుతూ ఆర్థికంగా నష్టపోయాడు. నష్టాలు పూరించేందుకు స్నేహితులు, తెలిసిన వారి వద్ద నుంచి భారీగా నగదును అప్పుగా తీసుకుని మరోసారి ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌లో పెట్టుబడులు పెట్టాడు. అయితే ఎంత పెట్టుబడి పెట్టినా అతడికి లాభాలు రాకపోగా, ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయాడు. ఈ క్రమంలోనే సూసైడ్‌కు పాల్పడినట్లు తెలుస్తోంది. ఆత్మహత్యకు ముందు రవీందర్ ఓ సెల్ఫీ వీడియోను విడుదల చేశాడు. ఆన్‌లైన్ గేమ్స్‌లో పెట్టుబడులు పెట్టి మోసపోయానని వీడియోలో ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక సమస్యలతో బాధపడుతున్నానని, తనలా ఇంకెవరూ మోసపోవద్దంటూ స్నేహితులను కోరాడు. తన చావుకు ఎవరూ బాధ్యులు కాదంటూ వీడియో రికార్డ్ చేసిన అనంతరం గదిలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రవీందర్ ఆర్థిక సమస్యలతో ఎక్కడెక్కడ అప్పులు చేశాడు, ఎంత మేరకు నష్టపోయాడు, సూసైడ్‌కు పూర్తి కారణాలు

## జయాప జయాల పట్ల స్థిరత్వం కల్గివుండాలి



**జహీరాబాద్, తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 28:**

కృష్ణభక్తి పరాయణులైన భక్తులకు తాపములు ఎన్ని ఎదురైనప్పటికిని కలత చెందకుండా ఆత్మ స్థితిని కలిగి ఉంటారని సంగారెడ్డి జిల్లా కంది హరేకృష్ణ టెంపుల్ బాధ్యులు శ్రీ గోకులేష్ ప్రభుజీ ప్రవచించారు. జహీరాబాద్ పట్టణం మహీంద్రా కాలనీ లోని శ్రీ వెంకటేశ్వర మందిరంలో 187వ నగర సంకీర్తన రసరమ్యకరంగా సాగింది. జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సంకీర్తన కార్యక్రమం లో భక్తులు ప్రధాన వీధుల గుండా హరినామ సంకీర్తన చేస్తూ శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీమద్ భగవద్గీత సాంఖ్య యోగంలోని 56వ శ్లోకాన్ని ఉటంకిస్తూ ప్రభుజీ పై విధంగా వ్యాఖ్యానించారు. మనోకల్పిత భావాలను త్యజించి సదా కృష్ణ భక్తిలో లీనమైనవారిని ప్రశాంత నిశ్శేష మనోరథాంతరుడుగా పిలువబడుతారని చెప్పారు. జయాప జయాల యందు సదా ధీరుడిగా ఉండాలని ఆయన సెలవిచ్చారు. వీటన్నిటిని తన ఆధీనంలో ఉంచుకోవడానికి గాను కలియుగంలో ఉన్న ఒకే ఒక్క మహమంత్రం హరేకృష్ణ మహామంత్రమని సెలవిచ్చారు. ఈ మేరకు భక్తులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం నరసింహ ఆరతితో కార్యక్రమం ముగిసింది.

తెలుగు-వెలుగు
సోమవారం డిసెంబర్ 29 2025

# కడ్తాల్ మహేశ్వర మహా పిరమిడ్‌లో...
# 'కన్నులపండువగా పత్రీజీ ధ్యాన మహాయాగం..

» ఎనిమిది రకాల మానవులు ఉంటారు- బ్రహ్మర్షి పత్రీజీ






**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, డిసెంబర్ 28**
మనుషులో ఎనిమిది స్థితులుంటాయని బ్రహ్మర్షి పత్రీజీ వీడియా సందేశంలో తెలిపారు. మొదటిదైన మూలధార స్థితిలో ఉన్నవారికి ఎలాంటి జీవిత లక్ష్యం ఉండదన్నారు. రెండవది స్వాధిష్టానం స్థితిలో ఉన్నవారు నేను గొప్పవాడిని అనే అహంకారం కలిగి ఉంటారని, మూడోవదైన మణిపూరక స్థితిలో గల వారు పైన పటారం లోన లోటారం అనే విధంగా ఉంటారని, నాలుగోదైన అనాహతచక్రంలో ఉన్నవారు ముని లాగా మౌనంగా ఉంటారని, ఐదవదైన విశుద్ధ చక్రంలో ధ్యానయోగిలా ఉంటారని, ఆరోవ స్థితి అయిన ఆజ్ఞాచక్రంలో ఉన్నవారి మాటే వేదమవుతుందని చెప్పారు. అలాగే ఏడవదైన సహస్రార స్థితిలో ఉన్నవారు సేవా భావం కల్గివుంటారని, ఏదైన కాని, ఉంటే ఉండని, పోతేపోని అనే వారు ఎనిమిదవ స్థితిలో ఉండేవారని, వారే పిరమిడ్ మాస్టర్లని స్పష్టం చేసారు .మరో సందేశంలో ఏది నిత్యమో ఆదే సత్యమని, మనం దేని వెంబడి పరిగెడుతున్నామో తెలుసుకోవాలన్నారు. ఆత్మ, చైతన్యం మాత్రమే నిత్యం అని స్పష్టం చేసారు. ప్రాచీనకాలం నుంచి ఆనాపానసతి ఉంది- డాక్టర్ యుగంధర్

ప్రాచీన కాలం నుంచి ఆనాపానసతి ఉందని, వేదాల్లో, ఉపనిషత్తులో కూడా చెప్పబడిందని డాక్టర్ యుగేంధర్ తెలిపారు. అదేవిధంగా గౌతమి బుద్ధుడు , ఓషో లాంటి వారు కూడా ఆనాపానసతి గురించి తెలియజేసారని చెప్పారు. మనసు అస్తవ్యస్తంగా ఉన్నప్పుడు శ్వాస ఒక రకంగా ఉంటుందని, కళ్ళు మూసుకుంటే అనేక రకాలుగా ఉంటుందని చెప్పారు. శ్రవణం కూడ ధ్యానమే అని స్పష్టం చేసారు. ఎలాంటి ప్రయత్నం లేకుండా శ్వాస ఎలా ఉంటే ఆలానే గమనించాలని సూచించారు .ఉచ్చ్వాస నిచ్చ్వాస లో నిచ్చ్వాస ఎంతో ముఖ్యమైనదని, నిచ్చ్వాసలో చివరి క్షణం మరింత ముఖ్యమైనదని తెలిపారు. ఈ స్థితి లో శ్వాస శక్తి లాగా మారుతుందని, ఆతర్వాత చైతన్యగా మారి మూలచైతన్యంలోకి వెళుతుందని చెప్పారు. ఈ సమయంలో మన ఆలోచనలు, మన భావోద్వేగాల పరిశుద్ధి జరుగుతోందని, పరిశుద్ధి జరిగిన తర్వాత జరిగేదానిని నిర్వాణ అంటారని తెలిపారు. అనాపానసతిని వేదాల్లో ప్రాణప్రాణి సృతి అంటారని వెల్లడించారు. ధ్యాస అతి ముఖ్యమైనదని, దృష్టి నుంచి ధ్యాస తయారవుతుందని నిర్మలంగా, తదేకంగా, దయగా చిన్నపిల్లాడిలా ధ్యాసపై దృష్టి పెట్టాలని సూచించారు. ధ్యాన శ్వాస, ధ్యాస, ధారణ, ధ్యానంతో ధ్యాన స్థితిలోకి వెళుతామని, ధ్యానస్థితి అంటే ఆత్మస్థితి అని, ఈ స్థితిని అనుభవించాలంటే 8 పద్దతులను ఆచరించాల్సి ఉంటుందని చెప్పారు. ప్రతీజీ ధ్యాన మహాయాగం లో ప్రతి రోజు ప్రదర్శిస్తున్న రూరల్ మాస్టర్ల ఏవీలు ధ్యానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఇందులో భాగంగా అనకాపల్లి జిల్లా పూడిమడక గ్రామానికి చెందిన పిరమిడ్ మాస్టర్ సన్యాసిరావు ఏవీ ధ్యానులకు ఎంతో ప్రేరణనిచ్చింది. ఈ సందర్బంగా సన్యాసిరావు మాట్లాడుతూ.. తాను ట్రైన్ లో షిరిడి వెళుతుండగా చదివిన పుస్తకం తన జీవితాన్నే మార్చివేసిందని చెప్పారు. ధ్యాన మార్గంలోకి రాక ముందు చనిపోదామ నుకున్న తాను ధ్యానమార్గంలోకి వచ్చిన తర్వాత తన జీవితం ఎంతో ఆనందదాయకంగా మారిందని చెప్పారు. అయితే తమది మత్స్యకారుల గ్రామమని, అక్కడ మగవాళ్లు విపరీతంగా మద్యం తాగి ఆడవాళ్లను హింసించేవారని, దీంతో తన గ్రామస్తుల్లో మార్పు తీసుకొచ్చేందుకు గ్రామంలో తన ఇంటిముందే ధ్యాన మందిరాన్ని నిర్మించి ధ్యాన ప్రచారం మొదలుపెట్టానని చెప్పారు. ఎన్ని ఆటుపోట్లు ఎదురైన భయపడకుండా ధ్యానం, శాకాహార ప్రచారం చేస్తున్నానని తెలిపారు. పూడిమడక గ్రామాన్ని ప్రతి పిరమిడ్ మాస్టర్ సందర్శించాలని ఆహ్వానించారు.

స్త్రీయే వెలుగు అంశం

పత్రీజీ ధ్యాన మహాయాగం లో ఏడవ రోజు నిర్వహించిన జ్ఞాన సభ కార్యక్రమంలో "స్త్రీయే 5 వెలుగు" అనే అంశం గురించి చర్చాకార్యక్రమం జరిగింది. ఇందులో ధ్యాన జగత్ మాసపత్రిక చీఫ్ ఎడిటర్ స్వర్ణలత,
సేత్ కౌన్సిలర్ శ్రీనివాసరావు, సీనియర్ మాస్టర్ సురేష్, పత్రీజీ వెజిటేరియన్ మూమెంట్ ఫౌండర్ సుమంగళి, స్పిరిచ్యువల్ న్యూ ఏజీ సైన్స్ మాగజైన్ మేనేజింగ్ ఎడిటర్ సృజన, సీనియర్ మాస్టర్ శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా మాస్టర్ స్వర్ణలత మాట్లాడుతూ స్త్రీ తత్వం, ప్రతి మనిషిలో ఉంటుందని తెలిపారు. స్త్రీ తత్వం అంటే సహనం, అవగాహన, త్యాగం, ఒర్పు, మృదుతత్వం వంటి లక్షణాలను కలిగివుంటారని చెప్పారు. మాస్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ.. స్త్రీ ఇద్దరికి తల్లి అవుతుందని, స్త్రీ నుంచే కుటుంబానికి శక్తి అందుతుందని చెప్పారు. మాస్టర్ సురేష్ మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలు అన్నీ చేయగల సమర్థులన్నారు. సృష్టిలో ఉన్నవన్నీ కూడా ఓ స్త్రీలో ఉండడం వలన స్త్రీని సృష్టితో పోలుస్తారని మాస్టర్ సృజన వెల్లడించారు. ధ్యానం ద్వారా స్త్రీ తత్వం తెలుసుకుంటామని చెప్పారు. సాధారణ మహిళగా ఉన్న తాను ధ్యానం ద్వారానే నేడు పలు ప్రాంతాల్లో తిరిగుతూ ధ్యానం, శాకాహారం ప్రచారం చేయగల్గుతున్నానని మాస్టర్ సుమంగళ తెలిపారు.

## శ్రీరాముల రాజీరమ్మ గుండెపోటుతో మృతి





**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, డిసెంబర్ 28**
వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం, నారక్కపేట గ్రామానికి చెందిన శ్రీరాముల రాజీరమ్మ (78) గుండెపోటుతో మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. రాజీరమ్మకు ముగ్గురు అబ్బాయిలు, నలుగురు అమ్మాయిలు. అయితే గతంలో ఇద్దరు అమ్మాయిలు మృతిచెందగా.., గత సంవత్సరం క్రితం తన కుమారుడు ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ మృతి చెందారు. అప్పటి నుండి బెంగతో అనారోగ్యం బారిన పడి శనివారం రాత్రి మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులు, సామాజిక కార్యకర్తలు, వివిధ సంఘాల నేతలు పెద్ద ఎత్తున తరలివచ్చి రాజీరమ్మ భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు శంకరమ్మ, ఇందిర, రాజనర్సయ్య, రామస్వామి, రాంబాబు, దార మొగిలి, కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షురాలు గన్నారపు సరోజన, కేఏఎన్ పి ఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు గురుమిళ్ళ రాజు, గాయకులు పులుకుర్తి రాజేందర్, పిఎసిఎస్ డైరెక్టర్ మురళి, సామాజిక కార్యకర్తలు, నాయకులు వేల కుమార్, జనగాం ప్రభాకర్ గౌడ్, జీడి సుమన్, శంకర్, మామిడిపెల్లి కరుణాకర్, బొజ్జ రాజు, పోలోజు శంకర్ తదితరులు పాల్గొన్నారు. చివరగా సర్పంచ్ దండెం అనురాధ-సంపత్ ఆధ్వర్యంలో అంత్రక్రియలు జరిగాయి.

## కళ్యాణ లక్ష్మీ/షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, కార్పొరేటర్ విజయశ్రీ-సయ్యద్ రజాలి



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, డిసెంబర్ 28**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందజేస్తున్న కల్యాణ లక్ష్మి / షాది ముబారక్ చెక్కులను శనివారం 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ-సయ్యద్ రజాలి, నేతలతో కలిసి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. బాల సముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హనుమకొండ, కాజీపేట మండలాలకు చెందిన 84 మంది లబ్ధిదారులకు రూ.84,09,744 విలువ గల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర పాలన దిశ పూర్తిగా మారిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండూ సమతుల్యంగా అమలవుతున్నాయని స్పష్టం చేశారు. గత పాలనలో పరిమితులకే పరిమితమైన పథకాలు, నేడు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి చేరుతున్నాయని పేర్కొన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత నియోజకవర్గంలో ఎలాంటి పైరవీలు, సిఫారసులు, దళారుల వ్యవస్థకు తావు లేకుండా ప్రభుత్వ పథకాలు అమలు అవుతున్నాయని స్పష్టంగా చెప్పారు. ప్రజలకు న్యాయం జరగాలనే లక్ష్యంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడికి నేరుగా ప్రయోజనం అందేలా వ్యవస్థను శుద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. పేదలు, మహిళలు, మైనారిటీల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ రాజకీయ అజెండా అని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. అదే విధంగా కార్పొరేటర్ విజయశ్రీ-సయ్యద్ రజాలి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా నిలిచిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో.. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్ పశ్చిమను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ.. ప్రజా నాయకుడిగా నిలిచారన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి, కుటుంబానికి సంక్షేమం కార్యక్రమాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఏటీఎంలలో చోరీకి పాల్పడుతున్న అంతరాష్ట్ర ముఠా అరెస్ట్



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, డిసెంబర్ 28**
ఏటీఎం కేంద్రాల్లో నగదు బయటకు రాకుండా ఇనుప రేకును అడ్డంగా అమర్చి చోరీలకు పాల్పడుతున్న ఓ కొత్త తరహా ముఠాను వరంగల్ పోలీసులు చాక చక్యంగా పట్టుకున్నారు. రాజస్థాన్‌కు చెందిన అంతర్‌రాష్ట్ర ముఠాకు సంబంధించిన ఏడుగురు నిందితులను సీసీఎస్, కాజీపేట పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.5 లక్షల 10 వేల నగదు, రెండు కార్లు, ఏడు సెల్‌ఫోన్లు, ఐరన్ ప్లేట్లు, నకిలీ తాళం చెవులను స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో.. ఆరిఫ్ ఖాన్ (23), సర్ఫరాజ్ (24), ఎం.ఆష్ మహ్మద్ (29), షాపుస్ ఖాన్ (33), షారూఖాన్ (33), అస్లాం ఖాన్ (33), ఎం.షారుఖాన్ (27). వీరంతా రాజస్థాన్ రాష్ట్రం అల్వార్ జిల్లా మాల్కిడా తాలూకాకు చెందినవారిగా పోలీసులు గుర్తించారు. ఈ కేసు వివరాలను వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ కవిత వెల్లడించారు. ఒకే ప్రాంతానికి చెందిన ఈ యువకులు పరస్పరం పరిచయంతో కలిసి జల్సాలు చేసేవారని, ఆ ఖర్చులకు డబ్బు సరిపోక సులభంగా సంపాదించాలనే ఉద్దేశంతో ఏటీఎం చోరీలకు దిగినట్లు తెలిపారు. ఓ పరిచయస్తుడి ద్వారా ఎస్‌బీఐ బ్యాంకులకు సంబంధించిన పి ఈ ఆర్ టి ఓ కంపెనీ పాత ఏటీఎం మిషన్లలో ఉన్న లోపాలను అధ్యయనం చేసి, వాటిని తెరవడానికి నకిలీ తాళం చెవులు తయారు చేసుకున్నట్లు విచారణలో తేలింది. ముఠా సభ్యులు ముందుగా పి ఈ ఆర్ టి ఓ కంపెనీ ఏటీఎం ఉన్న కేంద్రాలను గుర్తించి, లోపలికి చొరబడి ఏటీఎం ముందు భాగాన్ని తెరిచి, డబ్బు బయటకు వచ్చే మార్గంలో గమ్‌తో ఇనుప ప్లేటును అమర్చేవారు. దీంతో ఖాతాదారులు నగదు డ్రా చేయగానే డబ్బు బయటకు రాకుండా మిషన్‌లోనే నిలిచిపోతుంది. ఖాతాదారుడు ఏటీఎం లోపంగా భావించి వెళ్లిపోయిన తరువాత, పరిసరాల్లో గమనిస్తూ ఉన్న ముఠా సభ్యులు తిరిగి వచ్చి ఏటీఎం తెరిచి అందులో నిలిచిపోయిన నగదును దోచుకునేవారు. అయితే ఖాతాదారుడికి మాత్రం నగదు డ్రా అయినట్లు మొబైల్‌కు మెసేజ్ వచ్చేది. తర్వాత బ్యాంకులకు ఫిర్యాదులు పెరిగాయి. ఈ సమావేశంలో పోలీస్ అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

» అభిమతం చేస్తూ.. కాంగ్రెస్ ఆవిర్భావ ర్యాలీ నిర్వహించిన 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ-సయ్యద్ రజాలి



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, డిసెంబర్ 28**
భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఆదివారం కాజీపేటలో 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ -సయ్యద్ రజాలి ఆధ్వర్యంలో.. కాంగ్రెస్ పార్టీ 141 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర, దేశ స్వతంత్ర సమరంలో మొదలై నేటి ప్రజాస్వామ్య పరిరక్షణ వరకు ప్రజలతో మమేకమైన తీరును కాంగ్రెస్ జెండా రెపరెపలను నేతలతో కలిసి డప్పు, చప్పుళ్ళ మధ్య 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ-సయ్యద్ రజాలి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. త్యాగాలు, బలిదానాలు, ప్రజా ఉద్యమాల పునాదులపై నిర్మితమైన కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ పేదలు, రైతులు, కార్మికులు, మహిళలు, యువత, బడుగు బలహీన వర్గాలు మరియు మైనార్టీల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా ముందుకు సాగిందని స్పష్టం చేశారు.దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ వంటి మహానాయకుల సేవలు మరువలేనివని పేర్కొన్నారు. సామ్యవాద భావజాలంతో ప్రజలకు విద్య, ఆరోగ్యం, ఉపాధి వంటి మౌలిక హక్కులను అందించడంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ రైతు భరోసా, మహిళల సంక్షేమం, పేదల నివాసం, సామాజిక భద్రతా పథకాల ద్వారా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేలేరు మాజీ ఉపసర్పంచ్, కంటెస్టెంట్ సర్పంచ్ సద్దాం హుస్సేన్, నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షులుగా మోత రోహిత్ ప్రమాణ స్వీకారం



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, డిసెంబర్ 28**
ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షులుగా మోత రోహిత్ ప్రమాణ స్వీకార మహోత్సవంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు%ఁ% మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ నవాబ్ ముజాహిద్ అలంఖాన్ పాల్గొని ప్రసంగించారు. ఆదివారం ఇందిరా భవన్ లో ఖైరతాబాద్ నూతన జిల్ల అధ్యక్షులు ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ విచ్చేసి నూతన డీసీసీ అధ్యక్షుడిగా మోత రోహిత్ ముదిరాజ్ కి హార్థిక శుభాకాంక్షలు చేయడం జరిగింది. అంతకు ముందు గన్ పార్క్ దగ్గర అమర వీరుల స్థూపానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి అక్కడి నుంచి కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున గాంధీ భవన్ కు ర్యాలీ గా రావడం జరిగింది. కార్యక్రమంలో పశువర్ధిక మరియు క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్, మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావు, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, టిపిసిసి ఉపాధ్యక్షులు %ఁ% మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ నవాబ్ ముజాహిద్ అలంఖాన్, అంబర్పేట నియోజకవర్గ ఇంచార్జ్ రోహిన్ రెడ్డి, నాంపల్లి ఇంచార్జ్ ఫిరోజ్ ఖాన్, సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు దీపక్ జాన్ , కార్వాన్ ఇంచార్జ్ మహమ్మద్ ఉస్మాన్, కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి , కాంగ్రెస్ పార్టీ జిల్ల సీనియర్ నాయకులు, వైస్ ప్రెసిడెంట్లు, జనరేట్ సెక్రటరీలు, సెక్రటరీలు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పంజాల భూపాల్ కుటుంబాన్ని పరామర్శించిన టీ-పీసీసీ ఉపాధ్యక్షులు నమిండ్ల శ్రీనివాస్

**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, డిసెంబర్ 28**
హసన్ పర్తి మండలం 65వ డివిజన్ దేవన్నపేట గ్రామంలో పంజాల భూపాల్ కుమారుడు పంజాల చరిత్ (బిట్టు) ఇటీవల రోడ్డు




ప్రమాదంలో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న టీ-పీసీసీ ఉపాధ్యక్షులు నమిండ్ల శ్రీనివాస్ ఆదివారం వారి నివాసానికి చేరుకొని చరిత్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఆయన వెంట పార్టీ శ్రేణులు, నాయకులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఇల్లందకుంట కాంగ్రెస్

**– మహాత్మా గాంధీ పేరును ఎంజీరేగా నుంచి తొలగించడంపై తీవ్ర నిరసన**



**తెలుగు వెలుగు ప్రతినిధి ఇల్లందకుంట డిసెంబర్ 28**
ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహభరితంగా చేపట్టారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం (ఎంజీరేగా) నుంచి జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని నిరసిస్తూ కరీంనగర్ డీసీసీ పిలుపు మేరకు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్, సీనియర్ నాయకులు కనుమల్ల సంపత్ దేశ చరిత్రలో కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య పరిరక్షణకు మూల స్తంభంగా నిలిచిందని అన్నారు. భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థ నిర్మాణంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర అత్యంత కీలకమైందని స్పష్టం చేశారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగా ఏర్పడిన స్వేచ్ఛా భారతదేశాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా నడిపించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలకే దక్కుతుందని పేర్కొన్నారు.
భారత రాజ్యాంగ రూపకల్పన, సార్వత్రిక ఓటు హక్కు అమలు, సెక్యులరిజం, ఫెడరలిజం, సామాజిక న్యాయం వంటి ప్రజాస్వామ్య మూల్యాలను దేశంలో బలంగా పాతిపెట్టిన పార్టీ కాంగ్రెస్ అని గుర్తు చేశారు. పేదలు, రైతులు, కార్మికులు, మహిళలు, విద్యార్థుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో చారిత్రక చట్టాలను తీసుకువచ్చిందని తెలిపారు.
ప్రత్యేకంగా
**– భూ సంస్కరణలు**
**– మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం (ఎంజీరేగా)**
**– జాతీయ ఆహార భద్రత చట్టం**
**– విద్య హక్కు చట్టం (ఆర్ టీ ఇ)**
వంటి చట్టాలు దేశ పేద ప్రజలకు భరోసాగా నిలిచాయని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్న నేటి పరిస్థితుల్లో కాంగ్రెస్ ఆలోచనా విధానం ఇప్పటికీ అత్యంత ప్రాసంగికమైందని అభిప్రాయపడ్డారు.
అనంతరం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఎంజీరేగా నుంచి జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించడం ద్వారా మహనీయులను అవమానించే దుశ్చర్యకు పాల్పడిందని మండిపడ్డారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహాత్మా గాంధీ పేరును తొలగించడం దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసే చర్యగా అభివర్ణించారు.
బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాజ్యాంగ వ్యతిరేక, ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలతో దేశ గౌరవాన్ని దెబ్బతీస్తోందని ఆరోపించారు. ఎంజీరేగా నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని స్పష్టం చేశారు. గ్రామీణ కార్మికులకు ఉపాధి, గౌరవం, న్యాయమైన వేతనం, సకాలంలో పరిహారం లభించే హక్కు కోసం కాంగ్రెస్ పార్టీ సమిష్టిగా పోరాడుతుందని తెలిపారు.
ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడకపోతే ప్రజలే బీజేపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. దేశ ఐక్యత, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పాత్ర అనివార్యమని మరోసారి స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో కళ్లెం సత్యనారాయణ రెడ్డి, సర్పంచులు కోరకండ్ల శ్రీనివాస్, ముష్కే కుమార్ ఉప సర్పంచ్, ఆరెల్లి రమేష్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, పెద్ద శివకుమార్, ధర్మకర్తలు కారింగుల రాజేందర్, బొమ్మ శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు మీసా రాజయ్య, మర్రి వీరారెడ్డి, బైరెడ్డి కొండల్ రెడ్డి, మేకల సురేష్, మూడెడ్ల రమేష్, తోడేటి కిషన్, ఎండి అజ్గర్, మారేపల్లి వేణు, రావుల రాజబాబు, గైకోటి రాజు, తోడేటి మధు, సరిగుమ్ములా సదానందం, పెరుమండ్ల రవికుమార్, మారపల్లి సుజన్ బాబు, ఆరే రమేష్ రెడ్డి, మంకుఐలయ్య, భోగం పృథ్వీరాజ్, రేణిగుంట్ల రవీందర్, గూడెపు ఓదెలు, తాడెం దిలీప్, మారెపల్లి సదయ్య, జిల్లెల్ల జలంధర్ రెడ్డి, కంచర్ల రవి, బెల్లం ఐలయ్య, నల్లగొండ నరేష్, జక్కు కుమారస్వామి, మాచర్ల శ్రీనివాస్, పరకాల మురళి, బీన వేణిమైపాల్ యాదవ్, గొట్టె రాజశేఖర్, భోగం చిరంజీవి, డిష్ రాజు, భోగం సాయిరాం, నేరెళ్ల సచిన్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మానవతా విలువలకు నిదర్శనంగా అమ్మ ఫౌండేషన్ సేవలు

**– మృతురాలి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేసిన అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి**



**తెలుగు వెలుగు ప్రతినిధి వీణవంక డిసెంబర్ 28**
కరీంనగర్ జిల్లా, వీణవంక మండలం, మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన గోనెల కాంతమ్మ గారు అనారోగ్య కారణాలతో ఏడు రోజుల క్రితం కన్నుమూశారు. కుటుంబానికి ప్రధాన ఆధారంగా ఉన్న ఆమె మృతి గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ కష్ట సమయంలో మృతురాలి కుటుంబానికి అండగా నిలవాల్సిన బాధ్యతను స్వయంగా ముందుకు తీసుకొని అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి మానవతా దృక్పథంతో సహాయ కార్యక్రమం చేపట్టింది.
ఈ ఘటన విషయం తెలుసుకున్న వెంటనే అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాసులు స్పందించి, తేది : 28-12-2025 (ఆదివారం) రోజున ఫౌండేషన్ సభ్యులందరితో కలిసి మృతురాలి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబానికి తక్షణ అవసరాలను దృష్టిలో ఉంచుకొని 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ సహాయం కేవలం ఆహార సహాయమే కాకుండా, మానసిక ధైర్యాన్ని కలిగించేలా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు.
ఈ సందర్భంగా మాట్లాడిన అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాసులు మాట్లాడుతూ, గోనెల కాంతమ్మ గారి భర్త గోనెల మొండయ్య గారు గ్రామంలోని ప్రతి కుటుంబానికి ఎన్నో ఏళ్లుగా సేవలు అందిస్తూ ప్రజల అభిమానాన్ని పొందారని తెలిపారు. చిన్నా-పెద్దా తేడా లేకుండా గ్రామస్తుల అవసరాలకు స్పందిస్తూ, సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడమే కాకుండా, అవసర సమయంలో అందరికీ తోడుగా నిలిచిన వ్యక్తిగా ఆయన గుర్తింపు పొందారని కొనియాడారు.
అలాగే ఇలాంటి సేవాభావం కలిగిన కుటుంబం నేడు ఎదుర్కొంటున్న ఈ కష్ట సమయంలో సమాజం మొత్తం వారి వెంటే ఉండాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గ్రామంలోని దాతలు, సానుభూతి గల వ్యక్తులు ముందుకు వచ్చి మృతురాలి కుటుంబానికి తమకు తోచిన విధంగా ఆర్థిక సహకారం, నిత్యావసర వస్తువుల సహాయం అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. అమ్మ ఫౌండేషన్ భవిష్యత్తులో కూడా ఈ కుటుంబానికి వీలైనంత సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.
గ్రామంలో సేవా కార్యక్రమాలకు అంకితభావంతో పనిచేస్తున్న అమ్మ ఫౌండేషన్ ఇలాంటి సందర్భాల్లో ముందుండి సహాయం చేయడం అభినందనీయమని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా, మానవతా విలువలే లక్ష్యంగా అమ్మ ఫౌండేషన్ చేస్తున్న సేవలు గ్రామానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు.
ఈ కార్యక్రమంలో తొమ్మిదవ వార్డు సభ్యులు గంధం ప్రశాంత్, అమ్మ ఫౌండేషన్ సభ్యులు గోనెల సాయిచరణ్, గోనెల అఖిల్, దూలం రాజయ్య, కొలిపాక పోచలింగం, గోనెల అరవింద సాయి, రాయణవేణి చిన్న అనిల్, రాయణవేణి కుమార్, రాయణవేణి సతీష్, గుమ్మడి అఖిల్, రాయణవేణి రాజు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.
కష్టకాలంలో బాధిత కుటుంబాలకు చేయూతనిచ్చే ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మరింత విస్తరించాలని, అమ్మ ఫౌండేషన్ చేస్తున్న సేవలు మరెందరికో ప్రేరణగా నిలవాలని గ్రామ ప్రజలు ఆకాంక్షించారు.

# పంట పొలంలో విద్యుత్ స్తంభాలు బాగు చేయండి

**-రైతుల ప్రాణాలు పోతే గాని పట్టించుకోరా..?**



**తెలుగు వెలుగు, అందోలు ప్రతినిధి:**
సంగారెడ్డి జిల్లా లోని పుల్కల్ మండల కేంద్రం లో పుల్కల్ గ్రామానికి చెందిన మన్నే మల్లమ్మ విఠల్ అనే రైతు భూమి సర్వే నంబర్ 111/ఆ లో 2.0200 రెండు ఎకరాల రెండు గుంటల పొలంలో విద్యుత్ స్తంభాలు పంట పొలంలో పక్కకు వంగడంతో పంట వేయడానికి ఇబ్బందికరంగా మారిన కరెంటు స్తంభాలకు సిమెంటు రాలిపోయి ఇన్ఫోసికులు తేలడంతో వర్షాకాలంలో వరి పంటలో వేసినంక పొలంలో దిగితే కరెంట్ షాక్ కొట్టడంతో రైతు పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని బాధితులు ఆవేదన వ్యక్తంచేశారు విద్యుత్ అధికారుల తీరుపై స్థానిక రైతులు మండిపడుతున్నారు. విద్యుత్ అధికారులపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని రైతులు మన్నే మల్లమ్మ మన్నే నర్సమ్మ మన్నె పోచయ్య మన్నె విఠల్ మన్నె సోమేశ్వర్ తెలిపారు

## మన్ కీ బాత్ వీక్షించిన బిజెపి నాయకులు



**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 28**
ప్రధాని నరేంద్ర మోడీ మానస పుత్రిక మన్ కీ బాత్ 129 వ సంచికను 17వ డివిజన్ 162 బూతులో శక్తి కేంద్రం ఇంచార్జి నరహరి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో వీక్షించారు. ప్రధాని తన ప్రసంగములో పలు అంశాలపైమాట్లాడిన తీరు ప్రశంసనీయమని, భారత దేశ ప్రజలకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ నూతన సంవత్సరంలో దేశంలో అనేక రంగాలలో ఇంకా అభివృద్ధి చెందడానికి ప్రతి ఒక్క పౌరుడు కృషి చేయాలని కోరారు .మన్ కీ బాత్ కార్య క్రమాన్ని పశ్చిమ జోన్ కన్వీనర్ జాడిబాల్ రెడ్డి, బూత్ నాయకులు ఈ రెడ్డి తిరుమల్ రెడ్డి, రాచకొండ సోమ శేఖర్, ఖచ్చు మధు, చందు గౌడ్, రామ్ రెడ్డి పాల్గొనీ వీక్షించారు

# దుబ్బాక పట్టణ కేంద్రంలోని శ్రీ బాలాజీ దేవాలయంలో ఈనెల 30 తేదీన వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించిన - దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి డిసెంబర్ 28**
సిద్దిపేట జిల్లాదుబ్బాక పట్టణ కేంద్రంలోని శ్రీ బాలాజీ దేవాలయంలో ఈనెల 30న జరగనున్న వైకుంఠ ఏకాదశి సందర్భంగా చేపడుతున్న ఏర్పాట్లపై దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి సమగ్రంగా పరిశీలించి రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దర్శన క్యూలైన్లు,తాగునీటి సదుపాయం, శౌచాలయాలు, విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్య ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. దేవాలయం మరియు పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, ప్రత్యేక పారిశుద్ధ్య సిబ్బందిని నియమించాలని సూచించారువైకుంఠ ఏకాదశి రోజున భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశమున్నందున భద్రతా చర్యలు కట్టుదిట్టంగా అమలు చేయాలని, పోలీస్, మున్సిపల్,



విద్యుత్ శాఖ మరియు ఆరోగ్య శాఖ అధికారులు పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా ట్రాఫిక్ ఆంక్షలు, వాహనాల పార్కింగ్, రాకపోకల నియంత్రణ విషయాల్లో ముందస్తు ప్రణాళికతో పని చేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితులనుఎదుర్కొనేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని, వివిధ శాఖల మధ్య సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి శ్రీ బాలాజీ దేవాలయానికి సంబంధించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అలాగే దేవాలయంలో నిర్వహించిన భగవద్గీత పారాయణంలో పాల్గొన్న విద్యార్థులను అభినందించి, వారి ఆధ్యాత్మిక, సాంస్కృతిక చైతన్యాన్ని కొనియాడారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో దేవాలయ అధికారులు, పోలీస్ శాఖ, మున్సిపల్ అధికారులు, దేవాలయ కమిటీ, ప్రజాప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం




**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 28:**
న్యూ ఢిల్లీలో ఈ నెల 12న జరిగిన అఖిల భారత దళిత్ సమ్మిట్ లో రామగుండం ప్రాంతానికి చెందిన మాల మహానాడు అధికార ప్రతినిధి కడమండ శ్రీహరికి భారతీయ దళిత సాహిత్య అకాడమీ, న్యూ ఢిల్లీ వారిచే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఫెలోషిప్ నేషనల్ అవార్డ్- 2025 అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆదివారం గోదావరిఖనిలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి పూల మాల మరియు శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం హరీష్ రెడ్డి మాట్లాడుతూ ఈ సమాజంలో పేరుకు పోయిన కుల వివక్షపై పోరాటం చేస్తూ జాతి అభ్యున్నతికి పాటుపడుతున్న శ్రీహరికి అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జహీద్ పాషా, మాజీ కార్పొరేటర్లు ఎన్వి రమణారెడ్డి, బొబ్బిలి సతీష్ మెరుగు చంద్రమౌళి, మాజీ ఉప సర్పంచ్ నర్సింగ్, పరుశ స్వాతి, యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొండ సురేష్, పోయిల రవి, మడిశెట్టి రవీందర్, అల్లి గణేష్, శ్రీహరి, బోట్ల పోషం, నీలం భిక్షపతి, నడిపల్లి సాయి, ఎండీ అత్తరుదిన్, రహమాన్, గొర్రె నర్సింగ్, గొర్రె శంకర్, యువరాజ్ నేత, ఉదయ్, శ్రీనివాస్ రావు, బొడ్డుపల్లి రాజు, మోబిన్, అనిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# 30న రాముని గుండాల కొండపై ముక్కోటి ఏకాదశి వేడుకలు

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 28:**
రాముని గుండాలా కొండపై స్వయంభువుగా వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి సన్నిధిలో ఈ నెల 30న ద్వాదశాబ్ద ముక్కోటి ఏకాదశి వేడుకలు నిర్వహిస్తున్నట్లు రాముని గుండాల కొండ, శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాస్థానం, శ్రీరామ పాద క్షేత్ర స్వయంభువు ప్రధాన కార్యదర్శి మేడి తిరుపతి తెలిపారు. మంగళవారం ఉదయం స్వామీ వారి ఉత్తర ద్వారా దర్శనం, సుదర్శన హెూమం, శ్రీదేవి



భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామీ కళ్యాణ మహెూత్సవం, కొండపై పల్లాకీ సేవా ద్వారా కోలాటం, భజన కీర్తనలతో ఉత్సవ విగ్రహాలతో ఊరేగింపు ఉంటుందన్నారు. అనంతరం అన్నదానం నిర్వహిస్తామని తెలిపారు. శ్రీనివాస కళ్యానోత్సవంలో ప్రత్యేక రుసుము అంటూ ఏమి లేదని, జంటలు మంగళహారతి, పూజ సామాగ్రితో పాల్గొనాలని ఆయన కోరారు.

## పారిశుధ్య కార్మికులకు, నిరుపేద కూలీలకు దుప్పట్ల పంపిణీ

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 28:**
గురువర్యుల ప్రథమ వర్ధంతి సందర్భంగా గురుభక్తిని చాటుకున్న శిష్యుడు.



కరీంనగర్ పట్టణానికి చెందిన ప్రముఖ టాక్స్ కన్సల్టెంట్ బ్రహ్మశ్రీ గారోజు రంగాచారి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆదివారం గోదావరిఖని లక్ష్మినగర్ లేబర్ అడ్డా వద్ద 320జీ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ సింహారాజుల కోదండరామ్ రమాదేవి దంపతుల చేతుల మీదుగా పారిశుధ్య కార్మికులకు మరియు నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ చేశారు. డిస్ట్రిక్ట్ గవర్నర్ మాట్లాడుతూ టాక్స్ రంగంలో మెలకువలు నేర్పిన గురువును మర్చిపోకుండా ప్రథమ వర్ధంతి రోజున గురువు జ్ఞాపకార్థం ఇంత మంచి సేవా కార్యక్రమాన్ని చేపట్టిన ప్రముఖ టాక్స్ కన్సల్టెంట్, లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని లక్ష్మినగర్ ప్రెసిడెంట్ లయన్ అనుగం క్రిష్ణమూర్తిని, వారి టీంను అభినందించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని లక్ష్మినగర్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ ఆవునూరి శంకర్, ట్రెజరర్ చొక్కారపు వెంకటేశ్వర్లు, చొక్కారపు కాశీనాథం, బంక రామస్వామి, రాజేందర్, నార్ల ప్రసాద్, ఇతర క్లబ్ అధ్యక్షులు మామిడిపల్లి శ్రీధర్, రేణుకుంట చందర్ కుమార్, వడ్లకొండ ఎల్లప్ప, సీనియర్ సభ్యులు చావ్లా, మల్లిఖార్జున్, గోపాల్ రావు, కోదాటి ప్రవీణ్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## రవి సుమన్ కు ఆత్మీయ సన్మానం

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 28:**
పాండిచ్చేరి ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు పొందిన రవి సుమన్ ను తెలంగాణ షార్ట్ ఫిలిం ప్రొడ్యూసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరుపున సన్మానించారు. గోదావరిఖనికి చెందిన రేడియం శ్రీనివాస్ సుపుత్రుడు రవి సుమన్ ఇటీవల పాండిచ్చేరిలోని సెంట్రల్ యూనివర్సిటీలో మాస్ మీడియా అండ్ కమ్యూనికేషన్ లో జాయిన్ అయిన కొద్ది మాసాలలోనే కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన స్వచ్ఛభారత్ షార్ట్ ఫిలిం కాంటెస్ట్లో పాల్గొని వారి ప్రతిభను ప్రదర్శించి తీసిన లఘు చిత్రానికి అవార్డు అందుకన్నారు. అవార్డును పాండిచ్చేరి ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్మతల మండలి పెద్దపల్లి శాఖ అధ్యక్షులు కొమ్మ కుమార్ యాదవ్, కళాతోరణం ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ అమేజింగ్ స్టార్ అశోక్ వేముల, సీనియర్ కళాకారులు దామెర శంకర్, గాంధీగిరి వార్తల చైర్మన్ దయానంద్ గాంధీ, కార్మిక నాయకులు సిహెచ్ ఉపేందర్, డైరెక్టర్లు గొట్టే మహేష్, నగునూరి విజయ్, సంపత్ ఊదరి, బిఎన్ క్రియేషన్ అధినేత బడికిల గణేష్, కళాకారిణి జక్కిని శ్రీలత, మేకల శ్రీకాంత్, డాక్టర్ జెవీ రాజు న్యూ ఇండియా పార్టీ, సీనియర్ కళాకారులు వాసు, కుమార్, లక్ష్మణ్, అంజన్న, దామెర రాజేష్, రేడియం శ్రీనివాస్, వి6 శంకర్, ఉపాధ్యాయులు సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## పెన్షనర్లబకాయిలు వెంటనే చెల్లించాలి

**– ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసిన బిజెపి సెల్ నాయకులు**

**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 28**
మార్చ్2024 నుండి ఉద్యోగ విరమణ చెందిన ఉపాధ్యాయ, ఉద్యోగులకు రావలసిన పెన్షన్ బకాయిలు వెంటనే చెల్లించాలని, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని బిజెపి రాష్ట్ర సెల్ కో చైర్మెన్ నరహరి లక్ష్మారెడ్డి, జిల్లా సెల్ నాయకులు గంటల నరసింహారెడ్డి, బొంగోని పరుశురాం, సంధి మోహన్ రెడ్డి, కర్ర ప్రభాకర్ రెడ్డి, ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.
సోమవారం నుండి జరుగుచున్న శాసనసభ సమావేశంల్లో ఉపాధ్యాయ , పట్టభద్రుల ఎమ్మెల్సీలు ఉపాధ్యా య, ఉద్యోగ, పెన్షనర్ల సమస్యలు రావలసిన,ఐదు డిఏలు, పి ఆర్ సి, మార్చ్ 24 నుండి విరమణ పొందిన ఉద్యోగుల, ఉపాధ్యాయుల బకాయిలను ఇప్పించడానికి శాసనమండలిలో ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేయాలని తమ ప్రకటనలో తెలిపారు .

## విధుల్లో మానవత్వం..

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 28:**
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్, గోదావరిఖని మున్సిపల్ టీ జంక్షన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మోటార్‌సైకిల్‌పై ప్రయాణిస్తున్న దంపతులు తీవ్రంగా గాయపడ్డారు. సంఘటన సమయంలో అక్కడే ఉన్న రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి.రాజేశ్వరరావు వెంటనే స్పందించి గాయపడిన వారిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అలాగే ప్రమాదానికి కారణమైన కారును, డ్రైవర్‌ను గోదావరిఖని వన్ టౌన్ పోలీసులకు అప్పగించారు. విధుల్లో భాగంగా ట్రాఫిక్ నియంత్రణను సమర్థవంతంగా నిర్వహిస్తూనే, మానవత్వాన్ని చాటుతూ ఇన్‌స్పెక్టర్ చూపిన చొరవను స్థానికులు అభినందించారు. ఈ ఘటనతో ట్రాఫిక్ పోలీసులు ప్రజల భద్రతతో పాటు ప్రాణరక్షణలోనూ ముందుంటారనే నమ్మకం ప్రజల్లో మరింత బలపడిందని వారు పేర్కొన్నారు.



## భీమేశ్వర స్వామిని దర్శించుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన శ్రీ భీమేశ్వర స్వామిని ఆదివారం భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రీతికరమైన కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు వారికి వేద ఆశీర్వచనం అందజేశారు. ప్రోటోకాల్ ఏఈఓ జి. అశోక్ కుమార్ శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు నునుగొండ రాజేందర్, జూనియర్ అసిస్టెంట్ కుమార్, నరాల రాజు, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీతో బాధిత కుటుంబాలకు ఊరట

**తెలుగు వెలుగు ప్రతినిధి వీణవంక డిసెంబర్ 28**
వీణవంక మండలానికి చెందిన 15 మంది లబ్ధిదారులకు రూ.5.71 లక్షల ఆర్థిక సహాయం వీణవంక మండలంలోని పలు గ్రామాలకు చెందిన పేద, మధ్యతరగతి కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సి ఎం ఆర్ ఎఫ్) ద్వారా కీలకమైన ఆర్థిక సహాయం అందించింది. ఇటీవల అనారోగ్యానికి గురై వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులు, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఓడితల ప్రణవ్ బాబు వద్ద దరఖాస్తులు చేసుకున్నారు. బాధితుల పరిస్థితిని పరిగణలోకి తీసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ నిధులను మంజూరు చేసింది.



ఈ సహాయంలో భాగంగా వీణవంక మండలంలోని 11 గ్రామాలకు చెందిన మొత్తం 15 మంది లబ్ధిదారులకు రూ.5 లక్షల 71 వేల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి. ఈ చెక్కులను హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఓడితల ప్రణవ్ బాబు చేతుల మీదిగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాల ముఖాల్లో ఆనందం, ఆశ స్పష్టంగా కనిపించిందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.
ఈ సందర్భంగా మాట్లాడిన ఓడితల ప్రణవ్ బాబు, పేద ప్రజల ఆరోగ్య రక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. అనారోగ్యంతో చికిత్స ఖర్చులు భరించలేని కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ నిధులు పెద్ద ఊరటగా మారాయని తెలిపారు. అవసరమైన ప్రతి అర్హుడైన బాధితుడికి ప్రభుత్వ సహాయం అందేలా తనవంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ప్రజల కోసం పని చేయడమే తన రాజకీయ జీవిత లక్ష్యమని పేర్కొన్నారు.
మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా సంక్షేమాన్ని కేంద్రబిందువుగా చేసుకొని పాలన కొనసాగిస్తోందని అన్నారు. గతంలో సీఎంఆర్ఎఫ్ కోసం ప్రజలు ఎన్నో చుట్టాలు తిరగాల్సి వచ్చేదని, ప్రస్తుతం పారదర్శకంగా, వేగంగా సహాయం అందుతోందని అన్నారు. ఈ ఆర్థిక సహాయం అనేక కుటుంబాలకు ప్రాణాధారంగా నిలుస్తోందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, సీఎం సహాయ నిధి ద్వారా అందుతున్న ఈ చెక్కులు కేవలం ఆర్థిక సహాయమే కాకుండా, ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకానికి నిదర్శనమని తెలిపారు. ప్రజల కష్టాలను తమ కష్టాలుగా భావించే ప్రభుత్వం మాత్రమే ఇలాంటి సహాయాన్ని అందించగలదని అన్నారు.
ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, సర్పంచులు గెల్లు శ్రీనివాస్, శ్రీ రామోజు చంద్రమౌళి, మాజీ సర్పంచులు మేకల ఎల్లారెడ్డి, పార్లపల్లి రమేష్, నాయకులు కంకణాల జగదీశ్వర్ రెడ్డి, పల్లెర్ల కిరణ్, అల్లపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు రాచపల్లి సంపత్, ఎల్కపల్లి లక్ష్మణ్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
ప్రభుత్వం ప్రజల పక్షాన నిలిచి తీసుకుంటున్న ఈ నిర్ణయాలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మరింత భరోసా కలిగిస్తున్నాయని, రాబోయే రోజుల్లో మరింత ఎక్కువ మందికి సీఎంఆర్ఎఫ్ సహాయం అందేలా కృషి చేస్తామని కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా వెల్లడించారు.

## భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 28**
అంబేద్కర్ చౌక్ వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ – రాజ్యాంగ పీఠిక పఠనం – ప్రజాస్వామ్య పరిరక్షణపై ప్రతిజ్ఞలిలి
భారత దేశ రాజకీయ చరిత్రలో ప్రజాస్వామ్యానికి పునాదిగా నిలిచిన భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవాన్ని జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ శ్రేణులు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మికుంట అంబేద్కర్ చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య ఆధ్వర్యంలో అఖిల భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి ఘనంగా ఎగరేశారు. అనంతరం రాజ్యాంగ పీఠికను సమూహంగా పఠిస్తూ, భారత రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య వ్యవస్థ, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడుతామని ప్రతిజ్ఞ చేశారు.
ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు దేశ సేవే లక్ష్యంగా నిర్విరామంగా పనిచేస్తోందని అన్నారు. స్వాతంత్ర్య సమరంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని, ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశం కోసం త్యాగాలు చేశారని గుర్తు చేశారు. జైలు జీవితం గడిపి కూడా ప్రజాస్వామ్య విలువలను కాపాడిన కాంగ్రెస్ నాయకుల త్యాగాలు తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని తెలిపారు.



అలాగే భారత రాజ్యాంగ రూపకల్పన, సార్వత్రిక ఓటు హక్కు, సెక్యులరిజం, ఫెడరలిజం, సామాజిక న్యాయం వంటి మూల స్తంభాలను బలపరిచిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని పేర్కొన్నారు. పేదలు, రైతులు, కార్మికులు, మహిళలు, విద్యార్థుల సంక్షేమం కోసం ఎన్నో చారిత్రక చట్టాలు కాంగ్రెస్ ప్రభుత్వాల కాలంలోనే అమలులోకి వచ్చాయని వివరించారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి, క్రమశిక్షణతో పని చేస్తామని, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తామని బ్లాక్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య పార్టీ శ్రేణులతో ప్రమాణం చేయించారు. ప్రజల పక్షాన నిలబడి పనిచేయడమే కాంగ్రెస్ కార్యకర్తల ధర్మమని అన్నారు.
జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకరి రమేష్ మాట్లాడుతూ, నేటి పరిస్థితుల్లో ప్రజాస్వామ్య విలువలు ప్రమాదంలో ఉన్నాయని, వాటిని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ మరింత బలంగా ప్రజల్లోకి వెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. రాజ్యాంగాన్ని, సామాజిక సమానత్వాన్ని కాపాడాలంటే కాంగ్రెస్ పార్టీ ఆలోచనా విధానమే దారి చూపుతుందని అభిప్రాయపడ్డారు.
ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పొనగంటి మల్లయ్య, దేశిని కోటి, జమ్మికుంట మండల మరియు పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాళ్లు తోట స్వప్న, పుదరి రేణుక, యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మొహమ్మద్ సజ్జద్, ఫిషరీస్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పింగిలి రాకేష్ ముదిరాజ్, యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బూడిగే శ్రీకాంత్, సేవాదళ్ జమ్మికుంట మండల అధ్యక్షులు పవన్, కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ దేశిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పొనగంటి రవీందర్, పూదరి శివకుమార్ గౌడ్, దొడ్డె నవీన్, పింగిలి రమేష్, చెంచాల శ్రీనివాస్, దొగ్గల భాస్కర్, నరిగే సుమన్, రోమల రాజకుమార్, గుల్లి జాఫన్, చాంద్ పాషా, దేవేంద్ర చారి, శ్రీనివాస్ యాదవ్, సుధాకర్, లింగరావ్, ప్రవీణ్ గౌడ్, అజయ్ గౌడ్, రమేష్, చింటూ, ప్రణయ్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
కాంగ్రెస్ పార్టీ 141 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో ప్రజాస్వామ్య పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా కొనసాగుతోందని, భవిష్యత్తులో కూడా దేశం, రాష్ట్రం, ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ మరింత బలంగా పోరాడుతుందని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు.

## చదువుల తల్లి సావిత్రీబాయిఫూలే అని తెలుసుకోవాలి

**- మూల సూత్రాలను తెలుసుకోవాలన్నదే మా తపన...**
**- అట్టడుగు వర్గాలకు మహనీయుల చరిత్ర చాటి చెప్పాలి**
**- సమసమాజ స్థాపన ఉపన్యాసాలకే పరిమితం అవుతోంది**
**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**





**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని డిసెంబర్ 28**
శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంపెరిగిపోయి కంప్యూటర్, మొబైల్‌ఫోన్‌లలో ముందుకు సాగుతున్న క్రమంలో మూలసూత్రాలను తెలుసుకోవాలన్నదే మా తపన అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. హైదరాబాద్ గాంధీ నగర్ లోని %జూదీ% ఐఏఎస్ అకాడమీలో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో తెలంగాణ డిగ్రీ కళాశాలల బీసీ లెక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జీవిత చరిత్ర–నేటి సమాజానికి అన్వయింపు అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 500మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని నలుమూలల నుంచి డిగ్రీ కళాశాల విద్యార్థులు పోటీల్లో పాల్గొనేందుకు రావడం ఆనందంగా ఉందని, మీ మేధస్సును పరీక్షించుకోవడానికి ఇదో పరీక్ష అని ఆయన అన్నారు. కంప్యూటర్‌లు, మొబైల్ ఫోన్‌లలో అనేక విషయాలు వింటుంటారని, చూస్తుంటారని, కానీ ఇంకా అనేక విషయాలను తెలుసుకోవచ్చన్నారు. తాను ఎమ్మెల్యేస్థాయి ఎదిగినా భూమిని విడిచి సాగు చేసినట్లుగా తన ప్రయాణం కొనసాగుతుందని, తన ప్రయాణంలా మీ ప్రయాణం ఉండకూదనే ఆలోచనతో ముందుకు వచ్చినట్లు తెలిపారు. మహనీయులు ఎవరు వారి చరిత్ర ఏంటనే విషయాలు ఇంకా అనేక మందికి తెలియదని, కులాలు, మతాలు పెరిగిపోతున్న క్రమంలో అలాంటి వాటిని నిర్మూలించాలనే ఆలోచనతో చత్తీస్‌ఘడ్ రాష్ట్ర సరిహద్దుల్లోని ఓ మారుమూల ప్రాంతమైన మంథని నియోజకవర్గం నుంచి ఇక్కడకు వచ్చినట్లు ఆయన తెలిపారు. అయితే సమసమాజం ఏర్పడాలని అనేక మంది గొప్పగా ఉపన్యాసాలు ఇస్తుంటారని, కానీ ఆచరణలో మాత్రం జరుగడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మనకు నిజమైన చదువుల తల్లి సావిత్రీబాయి పూలే అని ఆమె చరిత్ర ఈ సమాజానికి తెలియజేయాలనే ఆలోచనతో డిగ్రీ కళాశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వచ్చే ఏడాది గొప్పగా పోటీలు నిర్వహించేందుకు ప్రయత్నం చేస్తామని, లక్ష బహుమతి ఇచ్చేలా క ృషి చేస్తానని అన్నారు. నిస్వార్థంగా ఎలాంటి బంధుప్రీతి లేకుండా పరీక్షా ఫలితాలు ఉంటాయని ఆయన తెలిపారు. తాను తన తల్లిని చూడలేదని, చిన్నతనంలోనే కోల్పోయానని, మీ తల్లి అంబలి, గంజి పోసేదని చుట్టుపక్కల వాళ్లు గొప్పగా చెప్పే వాళ్లని ఆమె సేవకు ప్రతిరూపంగా ఇలాంటి కార్యక్రమాలను తన తల్లిపేరును నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మహనీయులు జ్యోతిరావుపూలే, సావిత్రీబాయిపూలే చరిత్రను అట్టడుగువర్గాలకు చాటి చెప్పాల్సిన బాధ్యత అందరిపై ఉందని వాళ్లే మన వెలుగులు, మన జీవితమని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.....

# జమ్మికుంట క్రీడా చరిత్రలో సువర్ణాధ్యాయం

- అత్యాధునిక స్టేడియం, సింథటిక్ అథ్లెటిక్స్ ట్రాక్‌కు - కోట్లు మంజూరు
- మోడీ-బండి సంజయ్ చిత్రపటాలకు ఘనంగా పాలాభిషేకం



**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 28**

జమ్మికుంట పట్టణం క్రీడా రంగంలో ఒక చారిత్రక మలుపు దశకు చేరుకుందని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత యువతకు అంతర్జాతీయ స్థాయి క్రీడా వసతులు అందించాలనే దృఢ సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం జమ్మికుంటలో అత్యాధునిక స్టేడియం మరియు 4-లేన్ 400 మీటర్ల సింథటిక్ అథ్లెటిక్స్ ట్రాక్ నిర్మాణానికి రూ.6 కోట్ల 50 లక్షల రూపాయలు మంజూరు చేస్తూ పరిపాలనా అనుమతి ఇచ్చిన సందర్భంగా, జమ్మికుంట పట్టణంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. బీజేపీ జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తా వద్ద ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమం జమ్మికుంట ప్రజల్లో, ముఖ్యంగా యువతలో అపూర్వ ఉత్సాహాన్ని నింపింది.

కేంద్రమంత్రి బండి సంజయ్ చొరవతోనే భారీ నిధులు

ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, జమ్మికుంటకు ఈ స్థాయి నిధులు రావడానికి కేంద్రమంత్రి బండి సంజయ్ నిరంతర ప్రయత్నాలు, కేంద్ర ప్రభుత్వంతో చేసిన సమన్వయమే కారణమని తెలిపారు. జాతీయ క్రీడలు, యువజన వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో ఖేలో ఇండియా పథకం కింద ఈ ప్రాజెక్టును చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం పరిపాలనా అనుమతులు మంజూరు చేసిందని వివరించారు. ఈ మేరకు యువజన అభివృద్ధి, పర్యాటకం %డ% సంస్కృతి (క్రీడలు) శాఖకు చెందిన అండర్ సెక్రటరీ చంచల్ రాష్ట్ర ప్రభుత్వానికి అధికారికంగా లేఖ రాసి, ?6.50 కోట్లు మంజూరుకు పాలనాపరమైన అనుమతులు ఇచ్చారని తెలిపారు. ఇది జమ్మికుంటతో పాటు ఉత్తర తెలంగాణ మొత్తం క్రీడా అభివృద్ధికి మైలురాయిగా నిలుస్తుందని అన్నారు.

యువతకు అంతర్జాతీయ స్థాయి అవకాశాలు

బీజేపీ నాయకులు కొలకాని రాజు, ఆకుల రాజేందర్, బైరెడ్డి వెంకటరమణ మాట్లాడుతూ, ఈ స్టేడియం నిర్మాణం పూర్తయితే జమ్మికుంట, చుట్టుపక్కల గ్రామాల యువతకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీలకు సిద్ధమయ్యే అవకాశాలు లభిస్తాయని చెప్పారు. జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలకు (ఐఎఎఫ్ / వరల్డ్ అథ్లెటిక్స్) అనుగుణంగా 4-లేన్ 400 మీటర్ల సింథటిక్ అథ్లెటిక్స్ ట్రాక్ నిర్మాణం జరగనున్నదని తెలిపారు. ఈ వసతులతో యువ క్రీడాకారులు ప్రొఫెషనల్ శిక్షణ ఆధునిక మౌలిక వసతులు జాతీయ, అంతర్జాతీయ టోర్నమెంట్లకు సిద్ధం అయ్యే అవకాశం క్రీడల ద్వారా ఉద్యోగాలలో రిజర్వేషన్లు వంటి అనేక లాభాలు పొందగలుగుతారని అన్నారు. గ్రామీణ యువత కలలు నెరవేర్చే కేంద్ర ప్రభుత్వ దృష్టి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతిభను వెలికితీయాలనే ప్రధాని నరేంద్ర మోడీ దృష్టికి ఈ ప్రాజెక్టు నిదర్శనమని బీజేపీ నాయకులు తెలిపారు. విద్యతో పాటు క్రీడల్లోనూ యువతను ప్రోత్సహించడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. జమ్మికుంట క్రీడా అభివృద్ధి కేంద్రంగా మారి, ఉత్తర తెలంగాణకు క్రీడా రాజధానిగా ఎదిగే అన్ని అవకాశాలు ఉన్నాయని విశ్లేషించారు. పాలాభిషేక కార్యక్రమంలో భారీగా పాల్గొన్న నాయకులు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, కైలాసకోటి గణేష్, దొంతుల రాజ్ కుమార్, రాజేష్ ఠాకుర్, పల్లపు రవి, బచ్చు శివ, అబ్బిడి తిరుపతి రెడ్డి, బుజునూరు ఉప సర్పంచ్, రాకేష్ ఠాకూర్, ఎమనగండ్ల రామస్వామి, మోడం రాజు, రాము, తూడి రవిచందర్, మ్యాదరి శంకర్, పొనగంటి రవి, ఉడుగుల మహేందర్, ఆకుల తిరుపతి, పోచయ్య, సిరియాల విజయ్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంబరాల్లో పాల్గొన్నారు. జమ్మికుంటలో క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి దిశగా ఇది ఒక చారిత్రక ముందడుగు అని, రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు జమ్మికుంటకు తీసుకురావడానికి కేంద్రమంత్రి బండి సంజయ్ మరింత కృషి చేస్తారని ఈ సందర్భంగా బీజేపీ నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు.

# వెల్దుర్తి బిఆర్ఎస్ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు రంగి కృష్ణ ను సన్మానించిన

## - ధర్మారం గ్రామ మాజీ సర్పంచ్ విజయ సత్యం గౌడ్



**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి డిసెంబర్ 28**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం మన్నేవారి జలాల్పూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా గెల్పొందిన రంగి కృష్ణను సన్మానించిన ధర్మారం గ్రామ మాజీ సర్పంచ్ విజయ సత్యం గౌడ్లు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూబీసీ వర్గానికి చెందిన జలాల్ పూర్ గ్రామ సర్పంచ్ రంగి కృష్ణ సర్పంచుల పోరామ్ అధ్యక్షుడు గా ఎన్నుకున్న బి ఆర్ ఎస్ పార్టీ నాయకులకు అన్ని గ్రామాల సర్పంచ్ లకు కృతజ్ఞతలు తెలియజేసిన ధర్మారం గ్రామ మాజీ సర్పంచ్ మెల్ల విజయ సత్యనారాయణ గౌడ్ నేడు బిసి వర్గ నాయకులు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నామని ఇకనైనా బిసి నాయకులు ముందుకు వచ్చి అన్ని రంగాలలో మనం ఉన్నామని స్వార్థపర రాజకీయం చేయకుండా మన బీసీ నాయకులు మమేకంతో ఉండి బీసీ వర్గాన్ని ముందుకు తీసుకువెళ్లాలని సర్పంచ్ పోరంల అధ్యక్షునిగా ఎన్నుకోవడంలో బీసీ నాయకులను అనువుదొక్కే విధంగానే బిసి నాయకుడు సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా కావద్దు అని ఎన్నో క్షయ శక్తులుగా ప్రయత్నించిన కూడా మన్నే వారి జలాల్పూర్ రంగి కృష్ణ తన అభ్యుదత కృషితో తాను వెల్దుర్తి మండల బిసి నాయకుడిగా సర్పంచ్ ఫోరం అధ్యక్షులుగా ఎన్నుకోవడం బిసి నాయకులకే గర్వకారణమని నేడు అగ్రవర్ణ నాయకుల చేతిలో బీసీ వర్గాన్ని అనువదొక్కి ప్రయత్నంలోనే అగ్రవర్ణ నాయకులు ఉన్నారని చెప్పుకోవడానికి నిదర్శనమే జలాల్పూర్ సర్పంచ్ గా ఎన్నుకొన్న బీసీ నాయకుడు మచ్చలేని యువకుడు తన రాజకీయ చరిత్రలోనే మరోచరిత్ర గా సృష్టించాలని అగ్రవర్ణ నాయకులకు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోని బీసీ సామాజిక వర్గం ఉన్నదని అందరం కలిసి మెలిసి ఉంటేనే కలలు సుఖం అనే విధంగానే ఉంటేనే నేటి సమాజంలో బ్రతకగలమని కులం ముఖ్యం కాదు గుణం మొక్కమని విధంగానే అందరం ఒకే దారిలో వెళితేనే నేటి సమాజంలో బ్రతకడం సహజంగానే మారుతున్న రోజుల్లో కూడా కుల మత విభేదాలతో కాకుండా అందరం కలిసి ఉండాలని భావనతోనే జలాల్పూర్ సర్పంచ్ రంగి కృష్ణను సన్మానించడం జరిగిందని ధర్మారం మాజీ సర్పంచ్ విజయ సత్యం గౌడ్లు తెలిపారు కుల మతాలు ముఖ్యం కాదు మనుషుల గుణగణాలే మంచితత్వంతోని మనుషుల ఉండాలని కోరికతోనే వారిని సన్మానించడం జరిగిందని అగ్రవర్ణ కులాలను కించపరిచే బేధం కాదని అందరం కలిసి ఉండాలని దృక్పథంతో నే వారిని సన్మానించడం జరిగిందని వారు తెలియజేశారు

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

- వేములవాడ పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు
- అగ్రహారం ప్రధాన రహదారిపై విస్తృతంగా డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

మద్యం మత్తులో వాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వేములవాడ ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు అన్నారు. ఆదివారం సాయంత్రం వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం వద్ద సిరిసిల్ల- వేములవాడ ప్రధాన రహదారిపై ట్రాఫిక్ పోలీసులు ముమ్మరంగా డ్రంకన్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వాహనదారులకు బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు నిర్వహించి, మద్యం సేవించినట్లు తేలిన వారిపై కేసులు నమోదు చేసి చలాన్లు విధించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ ఇటీవల సిరిసిల్ల-వేములవాడ ప్రధాన రహదారిపై ప్రమాదాల సంఖ్య పెరుగుతుండటంతో పోలీసు శాఖ అప్రమత్తమైందని తెలిపారు. ఈ ప్రమాదాల్లో చాలా వరకు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లే జరుగుతున్నాయని వాహనదారులు హెచ్చరించారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలకు ముప్పు కలగకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. రాబోయే డిసెంబర్ 31 సందర్భంగా ప్రధాన కూడళ్లలో తనిఖీలను మరింత ముమ్మరం చేస్తామని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో ట్రాఫిక్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ విస్తరణ పనుల్లో వేగం పెంచండి

- నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- వివిధ శాఖల అధికారులతో క్యాంప్ కార్యాలయంలో సమీక్ష



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని, నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాజన్న ఆలయ విస్తరణ,అభివృద్ధి పనులపై వివిధ శాఖల అధికారులతో ప్రభుత్వ విప్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములవాడకు వచ్చే భక్తులకు ఎలాంటి లోటుపాట్లు కలగకుండా, దర్శన సౌకర్యాలు, మౌలిక వసతులు పకడ్బందీగా కల్పించాలని సూచించారు. ఆలయ విస్తరణ పనులు నిర్ణీత కాలవ్యవధిలో నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్కిటెక్ట్ సూర్యనారాయణ మూర్తి, ఐఐటీ ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యం, స్ట్రక్చరల్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి, ఆర్ అండ్ బీ ఎస్సీ రాము, ఈఈ నరసింహ చారి, దేవాదాయ ధర్మాదాయ శాఖ స్థపతి వల్లి నాయగం, ఈఈ దుర్గాప్రసాద్, ఆలయ ఈవో రమాదేవి, ఆలయ ఈఈ రాజేష్, డీఈలు రఘునందన్, మైపాల్ రెడ్డి, ఏఈఓ అశోక్ కుమార్, ఆలయ అర్చకులు చంద్రగిరి శరత్, మామిడిపల్లి శరత్‌తో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భీమేశ్వర స్వామి సేవలో ప్రముఖులు



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి బాలాలయంగా రూపుదిద్దుకున్న శ్రీ భీమేశ్వర స్వామిని వేములవాడ ఏఎస్పి కె.రుత్విక్ సాయి, ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ, ప్రస్తుత ఏపీఎస్ఆర్టీసీ ఎండీ ద్వారక తిరుమల రావు కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం వారికి ఆలయ మహా మండపంలో అర్చకులు వేదొక్త ఆశీర్వచనం అందజేయగా, ఆలయ ఈవో ఎల్. రమాదేవి వారికి స్వామివారి శేష వస్త్రాన్ని కప్పి, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, సీనియర్ అసిస్టెంట్ ఎడ్ల శివసాయి ఆలయ ఉద్యోగులు ఉన్నారు.

# మెదక్ జిల్లాలో ఆదివారం నాడు పలు మండలాల గ్రామాలలో పలు కార్యక్రమాలలో పాల్గొన్న మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి



**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి డిసెంబర్ 28**

మెదక్ జిల్లానర్సాపూర్ నియోజకవర్గ కేంద్రంలో పత్రిక సమావేశం నిర్వహించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డి లు. మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి డబుల్ బెడ్రూమ్ ఇళ్ల విషయంలో ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో ఇసుక దోపిడీ, స్టీల్ దోపిడీ చేశారు. మార్చినాటికి గతంలో నిర్మించిన ఇళ్లను నిరుపేదలకు పంపించేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిరావే దినోత్సవం సందఠరేగా మెదక్ రాందాస్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించిన మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డి మెదక్ జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ సమావేశం నిర్వహించిన మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డి పీసీసీ అబ్జర్వర్ శ్రవణ్ రావు, వర ప్రసాద్ . మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ కమిటీ నియామక ప్రక్రియను ప్రారంభించారు. ప్రతి నాయకులు,కార్యకర్తలు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ నెల 30 వరకు జిల్లా కమిటీ ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందిప్రముఖ పుణ్య క్షేత్రం శ్రీశ్రీశ్రీ ఏడుపాయల వన దుర్గ భవాని మాత అమ్మవారిని దర్శించుకున్న మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డి, జాతీయ యువజన కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి వర ప్రసాద్ శివ్వంపేట మండలం తిమ్మాపూర్ గ్రామంలో బంగారమ్మ తల్లి జాతర మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డి,జాతీయ యువజన కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి వర ప్రసాద్ నర్సాపూర్ మండల కేంద్రంలో మహా న్యూస్ నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డి,జాతీయ యువజన కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి వర ప్రసాద్ శివ్వంపేట్ మండలం ఉసిరికపల్లి గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ గుప్తా,మాజీ ఎంపీపీలు జ్యోతి సురేష్ నాయక్, లలిత నర్సింగ్,బ్లాక్ అధ్యక్షులు రిజ్వాన్, నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేశం,శివ్వంపేట్ మండల అధ్యక్షులు సుదర్శన్ గౌడ్,అభిషా?న్,మహిళా కాంగ్రెస్ నాయకురాలు వినోద, నర్సాపూర్ మైనారిటీ సెల్ అధ్యక్షులు అజ్మత్,సర్పంచులు అశోక్ గౌడ్, క్రిష? గౌడ్,ఆనంద్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనారు

# నేటి నుండి యథావిధిగా ప్రజావాణి

## - రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**తెలుగు వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**

ప్రజల సమస్యల పరిష్కారం కోసం రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నుంచి యథావిధిగా కొనసాగించనున్నట్లు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# చదువుల తల్లి సావిత్రీబాయిపూలే అని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

**- మూల సూత్రాలను తెలుసుకోవాలన్నదే మా తపన**
**- అట్టడుగు వర్గాలకు మహనీయుల చరిత్ర చాటి చెప్పాల్సిన బాధ్యత అందరిది**
**- సమసమాజ స్థాపన ఉపన్యాసాలకే పరిమితం అవుతోంది**
**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్ :28**
శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం విపరీతంగా పెరిగి, కంప్యూటర్లు, మొబైల్ ఫోన్ల ద్వారా ప్రపంచం చేతిలోకి వచ్చిన ఈ కాలంలో కూడా మన మూల సూత్రాలు, మన మహనీయుల చరిత్రను తెలుసుకోవాలన్నదే తమ తపన అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ స్పష్టం చేశారు. ఆధునికత వైపు పరుగులు తీస్తున్న సమాజంలో మన ఆలోచనలకు దిశానిర్దేశం చేసే విలువలు కనుమరుగవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.







హైదరాబాద్ గాంధీనగర్‌లోని సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీలో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో తెలంగాణ డిగ్రీ కళాశాలల బీసీ లెక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో "సావిత్రీబాయి పూలే జీవిత చరిత్ర - నేటి సమాజానికి అన్వయింపు" అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు 500 మంది డిగ్రీ కళాశాల విద్యార్థులు హాజరయ్యారు.
పరీక్ష కేంద్రాలను పరిశీలించిన అనంతరం పుట్ట మధూకర్ మాట్లాడుతూ% రాష్ట్ర నలుమూలల నుంచి విద్యార్థులు ఇంత పెద్ద సంఖ్యలో పోటీల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇది కేవలం వ్యాసరచన పోటీ మాత్రమే కాదని, మీ మేధస్సును పరీక్షించుకునే అవకాశం అని తెలిపారు. కంప్యూటర్లు, మొబైల్ ఫోన్లలో అనేక విషయాలు చూస్తున్నప్పటికీ, ఇంకా తెలియని అనేక గొప్ప విషయాలు మన చరిత్రలో దాగి ఉన్నాయని గుర్తించాలన్నారు.
తాను ఎమ్మెల్యే స్థాయికి ఎదిగినా భూమిని విడిచి సాగు చేసినట్లుగా తన ప్రయాణం కొనసాగిందని, తన ప్రయాణం మీ జీవితాలకు మార్గదర్శకంగా ఉండకూడదనే ఆలోచనతోనే ఇలాంటి కార్యక్రమాలను చేపడుతున్నానని తెలిపారు. మహనీయులు ఎవరు? వారి పోరాటాలు ఏమిటి? అన్న విషయాలు ఇప్పటికీ అనేక మందికి తెలియకపోవడం బాధాకరమని అన్నారు.
కులాలు, మతాలు పెరిగిపోతున్న ఈ సమాజంలో వాటిని నిర్మూలించి సమానత్వం వైపు నడిపించాలన్న సంకల్పంతోనే ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర సరిహద్దుల్లోని మారుమూల ప్రాంతమైన మంథని నియోజకవర్గం నుంచి ఇలాంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. సమసమాజం ఏర్పడాలంటూ చాలామంది గొప్పగా ఉపన్యాసాలు ఇస్తున్నారని, కానీ ఆచరణలో మాత్రం అవి కనిపించడం లేదని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మనకు నిజమైన "చదువుల తల్లి" సావిత్రీబాయి పూలే అని ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని, ఆమె జీవిత చరిత్రను సమాజానికి తెలియజేయాలనే ఉద్దేశంతోనే డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఈ వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. వచ్చే ఏడాది ఈ పోటీలను మరింత ఘనంగా నిర్వహించేందుకు ప్రయత్నిస్తామని, లక్ష రూపాయల బహుమతి అందించేలా కృషి చేస్తానని ప్రకటించారు. పరీక్ష ఫలితాలు పూర్తిగా నిస్వార్థంగా, ఎలాంటి బంధుప్రీతి లేకుండా ప్రకటిస్తామని స్పష్టం చేశారు. తాను చిన్నతనంలోనే తల్లిని కోల్పోయానని, తల్లి ప్రేమను అనుభవించలేదని భావోద్వేగంగా చెప్పారు. తన తల్లి లింగమ్మ సేవను గుర్తుగా ఉంచుకొని, ఆమె పేరుతోనే చారిటబుల్ ట్రస్ట్ స్థాపించి ఇలాంటి విద్యా, సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహనీయులు జ్యోతిరావు పూలే, సావిత్రీబాయి పూలే చరిత్రను ముఖ్యంగా అట్టడుగు వర్గాలకు చాటి చెప్పాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని, వారే మన వెలుగులు, వారే మన జీవితానికి దారి చూపే దీపాలని పుట్ట మధూకర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## 150 మంది అనార్ధులకు అన్నదానం




» దాతల సహకారంతో 1711 రోజులుగా సేవా కార్యక్రమాలు
» మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1711 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం దాతలు అందించిన సహకారంతో రాజన్న ఆలయంవద్ద 150 మంది భక్తులకు, పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పేదలకు అన్నార్తులకు ఒక్కపూటైనా భోజనం అందించడానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను గాని 92469 39388 నంబరుకు సంప్రదించాలని, ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు పాత సంతోష్, సగ్గు రాహుల్, పసుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ఆవిరావ దినోత్సవం

**తెలుగు వెలుగు, సంగారెడ్డి ప్రతినిధి:**
కాంగ్రెస్ పార్టీ 140 వ ఆవిరావే దినోత్సవ సందరరేగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జండాను టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, జిల్లా అధ్యక్షురాలు నిర్మలాజగ్గారెడ్డిలు ఆవిష్కరించారు. ఈ సందరరేగా జగ్గారెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. దేశ నిర్మాణంలో



ఎంతో మంది కాంగ్రెస్ నాయకుల ఆస్తులు, ప్రాణాలు సైతం లెక్క చేయకుండా ముందుకు వెళ్లారని గుర్తు చేశారు. 140 ఏళ్ల చరిత్ర కలిగిన గొప్ప పార్టీ అన్నారు. ఈ రోజులో బీజేపీ పార్టీకి సంబంధించిన సోషల్ మీడియాలో కాంగ్రెస్ పార్టీ పై దుష్ప్రచారాలు చెస్తూ కాంగ్రెస్ నాయకుల ఫోటోలు మార్ఫింగ్ చేసి యువతను తప్పుదోవ పట్టిస్తున్నారని, యువత వారి కుట్రలను గ్రహించాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ ఆంజనేయులు, సిడిసి రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘు గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, సదాశివపేట మండల అధ్యక్షులు సిద్దన్న, సంగారెడ్డి పట్టణ అధ్యక్షులు జార్జ్, బుచ్చి రాములు, నర్సింహారెడ్డి, నాయకులు కూన సంతోష్, కిరణ్ గౌడ్, మహేష్, శ్రీకాంతగౌడ్, బల్వంత్ రెడ్డి, అనిల్, చారి తదితరులు పాల్గొన్నారు.

## సంస్థాగతంగా బలోపేతం కావాలంటే కార్యకర్తలే కీలకం!

**-రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్, డా. రీయజ్.**

**తెలుగు వెలుగు, కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (డిసెంబర్ 28, 2025)**
కుమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఆదివారం రోజున ఆసిఫాబాద్ పట్టణం లో జిల్లా కార్యవర్గ విస్తరణ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంకు డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క అధ్యక్షతన వహించారు, జిల్లా అబ్జర్వర్, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షులు డా. రియాజ్ గారు ముఖ్య అతిథిగా హాజయ్యారు .ఈ కార్యక్రమం లో,జిల్లా ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, కోశాధికారి, అధికార ప్రతినిధులు తదితర కీలక పదవుల భర్తీకి సంబంధించి పార్టీ శ్రేణుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.



ఈ సందర్భంగా డా.రియాజ్, మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ పునర్నిర్మాణంలో కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. పార్టీ పట్ల నిబద్ధత, అనుభవం, ప్రజాసేవ దృక్పథం కలిగిన వారిని గుర్తించి బాధ్యతలు అప్పగిస్తామని తెలిపారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీని మరింత ప్రజల్లోకి తీసుకెళ్లేలా ప్రతి కార్యకర్త పనిచేయలని పిలుపునిచ్చారు. పార్టీలో పని చేసిన వారికి సరైన గుర్తింపు లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో నియోజక వర్గ ఇన్చార్జి శ్యామ్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమెత విశ్వనాథ్, కాంగ్రెస్ పార్టీ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పట్ల పాలకుల వివక్షను ఐక్యంగా ప్రతిఘటిద్దాం

- సమస్యల పరిష్కారంలో జాప్యం తగదు
- దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి
- జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడే సంఘం టీడబ్ల్యూజేఎఫ్
- వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య





**తెలుగు వెలుగు ప్రతినిధి సిద్దిపేట, డిసెంబర్ 28 :**
జర్నలిస్టుల పట్ల పాలకులు వివక్షతో వ్యవహరిస్తున్నారని, ఈ నిర్లక్ష్య ధోరణిని ఇకపై సహించేది లేదని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య స్పష్టమైన హెచ్చరిక చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా ఐక్యంగా పోరాటానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.
ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని నేతాజీ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన టీడబ్ల్యూజేఎఫ్ సిద్దిపేట జిల్లా మూడో మహాసభలో మామిడి సోమయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ% రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభంగా భావించే జర్నలిస్టులను పాలకులు నిర్లక్ష్యం చేయడం దురదృష్టకరమని అన్నారు. సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు చూపుతున్న జాప్యం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు.
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్నప్పటికీ ఇప్పటివరకు జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు కూడా జారీ చేయలేకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని మామిడి సోమయ్య విమర్శించారు. గతంలో అమల్లో ఉన్న జీవో నెంబర్ 239కు బదులుగా ఇటీవల ప్రభుత్వం జీవో 252ను తీసుకురావడం ద్వారా జర్నలిస్టుల్లో అయోమయం, ఆందోళనను పెంచిందని అన్నారు. అనేక లోపాలు, స్పష్టతలేమితో కూడిన ఈ జీవోను వెంటనే సవరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
జర్నలిస్టుల జీవన భద్రత, ఆరోగ్య బీమా, ఇళ్ల స్థలాలు, అక్రెడిటేషన్లు, సంక్షేమ పథకాలు వంటి దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు. సమస్యలను పట్టించుకోని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.
జర్నలిస్టుల సమస్యలపై చిత్తశుద్ధితో, నిరంతరంగా పోరాడుతున్న ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ అని, ఈ సంఘం ఎప్పటికీ జర్నలిస్టులకు అండగా నిలుస్తుందని మామిడి సోమయ్య భరోసా ఇచ్చారు. ప్రతి జిల్లాలో సంఘాన్ని మరింత బలోపేతం చేసి ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.
ఈ మహాసభలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కో-కన్వీనర్లు పులిపలుపుల ఆనందం, వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, తన్నీరు శ్రీనివాస్, కుడితాడు బాపురావు, సిద్దిపేట జిల్లా నాయకులు మహిపాల్ రెడ్డి, వరయోగుల మురళీధర స్వామి తదితరులు పాల్గొని ప్రసంగించారు. జర్నలిస్టుల ఐక్యతే సమస్యల పరిష్కారానికి మార్గమని వారు పేర్కొన్నారు.
టీడబ్ల్యూజేఎఫ్ సిద్దిపేట జిల్లా నూతన కమిటీ ఎన్నిక
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) సిద్దిపేట జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
జిల్లా అధ్యక్షుడిగా సత్తు మహిపాల్ రెడ్డి (సూర్య దినపత్రిక),
ఉపాధ్యక్షులుగా ఆకుల రాజు (తెలంగాణవాణి), ముస్త్యాల యాదగిరి (సూర్య),
జిల్లా కార్యదర్శిగా ఖుద్రత్ అలీ (విజన్ ఆంధ్ర),
సహాయ కార్యదర్శులుగా గొట్టెం కోటేశ్వర రావు, ఎడబోయిన శ్రీనివాస రెడ్డి (జనం సాక్షి),
కోశాధికారిగా కుడిక్యాల సంపత్ (దిశ),
కార్యవర్గ సభ్యులుగా ప్రశాంత్ (ప్రజాదర్బార్), చెరుకు సతీష్ (సుమన్ టీవీ), గుంటిపల్లి శ్రీనివాస్ (సీవీఆర్), ధర్మపురి సందీప్ (పీపుల్స్ డైరీ),
జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా వరయోగుల మురళీధర్ తదితరులు ఎన్నికయ్యారు.
నూతనంగా ఎన్నికైన నాయకులు జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పని చేస్తామని, టీడబ్ల్యూజేఎఫ్‌ను జిల్లా స్థాయిలో మరింత బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు.

## ఉపాధిహామీ పథకంకు మహాత్మాగాంధీ పేరు కొనసాగించాలి

**-పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాకూరి వెంకటేశం**






**తెలుగు వెలుగు, అందోల్**
సంగారెడ్డి జిల్లా జోగిపేట పట్టణ కేంద్రంలో ఆదివారం పట్టణ కాంగ్రెస్ కార్యాలయము నుండి గాంధీ పార్క్ వరకు ర్యాలీగా వెళ్ళి జాతీయ ఉపాధి పథకం పెరు మార్పు గురించి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీఎత్తున నిరసన కార్యక్రమము చేపట్టారు.
ఈ సందరరేగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాకూరి వెంకటేశం. మాట్లాడుతూ. దేశములో యూపీఏ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన జాతీయ ఉపాధి హామీ పథకం ను ఉద్దేశపూర్వకంగానే కుట్రపూరితంగా బీజేపీ ప్రభుత్వం, మహాత్మాగాంధీ పేరు తొలగించి మహాత్ముణి? అవమానపరిచారని ఈ పథకాన్ని శాశ్వతముగా తీసివేసి గ్రామీణ కూలీల పొట్టకొట్టాలని, చూస్తున్నారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మనసు మార్చుకొని గ్రామీణ కూలీల కోసం పథకాన్ని యధావిధిగా మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంగా కొనసాగించాలని ఆయన డిమాండు చేశారు.
ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు శివరాజ్,మాజీ కౌన్సిలర్స్ సురేందర్ గౌడ్,డాకూరి శంకర్,నాగరాజు నాని,పట్లోల్ల ప్రవీణ్,పిట్ల లక్ష్మణ్,చందర్, శరత్ బాబు, ఆత్మ కమిటీ సభ్యులు చిట్యాల మధు యాదయ్య ఖలీద్,నాయకులు డాకూరి శ్రీనివాస్, కోశికె రాజశేఖర్, గుర్రపు క ృష?, బేగారి అనిల్,జీషాన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేశం,ప్రవీణ్,మండల పార్టీ నాయకులు,నూతనముగా ఎన్నికైన సర్పంచులు నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు

## జమ్మికుంట విద్యారణ్య ఆవాస విద్యాలయంలో వ్యాసభగవానుని విగ్రహ ప్రాణప్రతిష్ట - ఆధ్యాత్మిక వైభవంతో ఘనంగా కార్యక్రమం

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 28**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కేశవపురం గ్రామంలో ఉన్న శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం పుష్యమాసం శుక్లపక్షం సప్తమి నాడు, ఆదివారం రోజున ఆధ్యాత్మిక శోభతో అలరారింది. భారతీయ వేదసాంప్రదాయానికి, గురు%-%శిష్య పరంపరకు ప్రతీకగా నిలిచే వ్యాసభగవానుని విగ్రహ ప్రాణప్రతిష్ట కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యాలయ ప్రాంగణం పూలతోరణాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రోచ్చారణలతో పుణ్యక్షేత్రాన్ని తలపించింది. ఉదయం నుంచే ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమ హవనాలతో కార్యక్రమం ప్రారంభమై భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.ఈ మహోత్తర కార్యక్రమంలో పాఠశాల సమితి అధ్యక్షులు చిట్టి రెడ్డి శ్రీనివాసరెడ్డి తమ కుటుంబ సభ్యులతో కలిసి ప్రధాన యజమానులుగా పాల్గొని, వ్యాసభగవానుని విగ్రహానికి ప్రాణప్రతిష్ట నిర్వహించి కార్యక్రమానికి శుభారంభం చేశారు. అనంతరం హోమ కార్యక్రమంలో కూడా పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.
అదేవిధంగా విద్యాభివృద్ధికి ప్రతీకగా నిలిచే సరస్వతి మాత మందిరానికి నూతన రూపురేఖలు దిద్దుతూ ప్రత్యేకంగా పునరుద్ధరణ పనులు చేపట్టారు. నూతనంగా అలంకరించబడిన సరస్వతి మాత మందిరం విద్యార్థులకు జ్ఞానారాధన కేంద్రంగా మరింత ప్రేరణనిచ్చే విధంగా తీర్చిదిద్దారు.



ఈ కార్యక్రమంలో పాఠశాల సమితి సభ్యులు, ప్రబంధకారిణి సభ్యులు, పలువురు గ్రామ పెద్దలు, ఆచార్యులు, మాతాజీలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వారి సమక్షంలో జరిగిన పూజా కార్యక్రమాలు భక్తులను ఆధ్యాత్మికంగా ముంచెత్తాయి.
విద్యార్థులు కూడా ఈ వేడుకల్లో చురుకుగా పాల్గొని భజన కార్యక్రమాలను ఎంతో చక్కగా నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చిన్నారుల భక్తిగీతాలు, భజనలు అందరినీ ఆకట్టుకుని కార్యక్రమానికి ప్రత్యేక శోభను చేకూర్చాయి.
ఈ సమస్త కార్యక్రమాలను అనుభవజ్ఞులైన పురోహితులు ఖపర్తన్ వేదోక్తంగా, శాస్త్రోక్తంగా నిర్వహించి కార్యక్రమానికి సంపూర్ణత తీసుకువచ్చారు.
వ్యాసభగవానుని విగ్రహ ప్రతిష్టతో విద్యారణ్య ఆవాస విద్యాలయం ఆధ్యాత్మిక విద్యకు, నైతిక విలువలకు, సాంస్కృతిక పరంపరలకు నిలువెత్తు నిదర్శనంగా మారిందని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు. ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థుల్లో సంస్కారం, క్రమశిక్షణ, గురుభక్తిని పెంపొందిస్తాయని నిర్వాహకులు తెలిపారు.

# ఘనంగా జాతీయ కాంగ్రెస్ పార్టీ 141 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

(తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట)

జమ్మికుంట అంబేద్కర్ చౌక్ వద్ద బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొలుగూరి సదయ్య ఆధ్వర్యంలో అఖిల భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 141 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రట్నం జెండా ఎగరావేసి రాజ్యాంగ పీఠికను చదివారు. అనంతరం వారు మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ నియమ నిబంధనలకు, క్రమశిక్షణంతో, ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందే విధంగా కట్టుబడి ఉంటామన్నారు. కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు నిర్విరామ కృషి చేసి దేశ స్వాతంత్ర ఉద్యమంలో ఎందరో మహానుభావులు వారి పోరాటంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రాణాలు అర్పించారు, జైలు జీవితం గడిపిన కీలక పాత్ర పోషించి తరతరాలకు చెరగని వేసుకుందన్నారు.
అంతకుముందు
జమ్మికుంట బ్లాక్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య ప్రమాణం చేయించారు.



ఈ కార్యక్రమం లో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకరి రమేష్, వ్యవసాయ మార్కెట్ వైస్ చెర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పొనగంటి మల్లయ్య, దేశిని కోటి, జమ్మికుంట మండల మరియు పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాళ్ళు తోట స్వప, పుదరి రేణుక, యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మొహమ్మద్ సజ్జద్, కాంగ్రెస్ ఫిషరీష్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పింగిలి రాకేష్ ముదిరాజ్, యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బూడిగే శ్రీకాంత్, సేవాదళ్ జమ్మికుంట మండల అధ్యక్షులు పవన్,కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ దేశిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పొనగంటి రవీందర్, పూదరి శివ కుమార్ గౌడ్, దొడ్డె నవీన్, పింగిలి రమేష్, చెంచాల శ్రీనివాస్, దొగ్గల భాస్కర్, నరిగే సుమన్, రోమల రాజకుమార్, గుల్లి జాఫన్, చాంద్ పాషా, దేవేంద్రా చారి, శ్రీనివాస్ యాదవ్, సుధాకర్, లింగ రావ్, ప్రవీణ్ గౌడ్,అజయ్ గౌడ్, రమేష్, చింటూ, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# కరెన్సీ నోట్ల మీద మహాత్మా గాంధీ ఫోటో తీసేయాలని మోదీ, అమిత్ షా కుట్ర

హైదరాబాద్ డిసెంబర్ 28 తెలుగు వెలుగు

కరెన్సీ నోట్ల మీద మహాత్మా గాంధీ ఫోటో తీసేయాలని మోదీ, అమిత్ షా కుట్ర చేస్తున్నార ని విమర్శించారు
గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ కుటుంబ చరిత్ర దేశంలో లేకుండా చేయాలని చూస్తున్నారని
.....కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో జగ్గారెడ్డి
తెలిపారు
ప్రజలు స్వేచ్ఛగా జీవించాలని మహాత్మా గాంధీ నేతృత్వంలో మోతీలాల్ నెహ్రూ, జవహర్ లాల్ నెహ్రూ.. ఇంకా ఎందరో పెద్దలు దేశ స్వాతంత్రం కోసం శాంతియుత మార్గంలో పోరాటం చేశార ని గుర్తు చేశారు



జవహర్ లాల్ నెహ్రూ కాబినెట్ లో అంబేద్కర్ న్యాయ శాఖ మంత్రిగా ఉండి, సమస్త కులాలు, సమస్త మతాల ప్రజలు స్వేచ్ఛగా ఉండాలని రాజ్యాంగం రాసార ని కాంగ్రెస్ పార్టీ స్థాపించి 141 ఏళ్లు అవుతున్న సందర్భంగా ఆదివారం సంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరించిన జగ్గారెడ్డి, నిర్మల స్వాతంత్ర ఉద్యమంలో మోదీ, అమిత్ షా పాత్ర లేదు. స్వాతంత్రం వచ్చినపుడు వారు ఇంకా పుట్టనే లేదు. కానీ జవహర్ లాల్ నెహ్రూ ఏం దేశానికి ఏం చేశారని మోదీ, అమిత్ షా చాలా విచిత్రంగా మాట్లాడుతున్నార ని దేశ స్వాతంత్రం కోసం జవహర్ లాల్ నెహ్రూ 12 ఏళ్లు జైలు జీవితం గడిపారు. ఈ దేశ ప్రజల కోసం ఇందిరాగాంధీ కూడా జైలుకు వెళ్లారని చెప్పారు మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, రాహుల్ గాంధీ కుటుంబాన్ని టార్గెట్ చేసి మోదీ, అమిత్ షా పని చేస్తున్నారు. ఈ విషయాన్ని దేశ ప్రజలు గమనించాల ని ఈ దేశప్రజలు సుఖ శాంతులతో బతకాలన్నా, హక్కులు పొందాలన్నా రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావాలని తెలిపారు

# నూతన సంవత్సర వేడుకల సందర్భంగా డిసెంబర్ చివరి వారంలో ఎక్సైజ్ శాఖ ముప్పేట దాడులు

హైదరాబాద్ డిసెంబర్ 28 తెలుగు వెలుగు

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రొహిబిషన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌లు, జిల్లా టాస్క్ ఫోర్స్ , ఎక్సైజ్ స్టేషన్ల బృందాలు అవసరమున్న చోట సంయుక్తంగా, లేదా విడివిడిగా ప్రత్యేక దాడులు నిర్వహించనున్నాయని తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ సి. హరికిరణ్ అన్నారు. 27-12-2025 నుండి 1-1-2026 వరకు (6) రోజుల పాటు నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్ తో పాటు డ్రగ్స్ సరఫరా అమ్మకాలు, వినియోగాలపై తనిఖీలు, దాడులు నిర్వహించాలని ఆయన ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. తెలంగాణకు నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ రైళ్లలోను, రోడ్డు మార్గాల ద్వారా బస్సుల్లో, పార్సిల్ వాహనాల్లో, కారులు ఇతర ప్రైవేట్ వాహనాల లోను, వాయు మార్గాల ద్వారానూ వచ్చె అవకాశం ఉన్న దరిమిలా, అలాంటి అన్ని వాహనా మార్గాలపై ప్రత్యేక తనిఖీలు చేపట్టి ఎన్‌పీడీఎల్ మద్యాన్ని తెలంగాణలోనికి రాకుండా నిలువరించాలని



కమీషనర్ అధికారులను అదేశించారు. హర్యానా, ఢిల్లీ ల నుండి ఎన్ డి పి ఎల్ మద్యం అసిఫాబాద్, మంచిర్యాల్, రామగుండం, ఖాజీపేట, భువనగిరి స్టేషన్ల మీదుగా తెలంగాణ ఎక్స్‌ప్రెస్ తదితర రైళ్లలోనూ, అలాగే గోవా నుంచి గద్వాల్, మహబూబ్‌నగర్, వికారాబాద్ ల మీదుగా వాస్కోడిగామా తదితర రైల్లల్లోను కోర్ అర్బన్ ప్రాంతానికి (%ుజఖ=%) వస్తున్నట్లు ఎక్సైజ్ శాఖ గుర్తించిందని అన్నారు. విమానాల్లోను పై ప్రాంతాలనుండి %చీణూూ% వస్తున్నట్టు గుర్తించామన్నారు. ఎక్సైజ్ శాఖలో పని చేస్తున్న నాలుగు ఎస్టీఎఫ్ టీమ్‌లు, జిల్లాలో ఉండే ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌లు, డీటీఎఫ్ టీమ్‌ల (34) తో పాటు ఆయా ఎక్సైజ్ స్టేషన్ల సిబ్బంది (151) కలిసి ముప్పేట దాడులు నిర్వహించనున్నారని తెలిపారు. ఇప్పటికే ప్రారంభమైన ఈ దాడుల్లో అధిక మోతాదులో నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్‌ను, %ూ+ ఖబంప్త, వీణహీూ% లాంటి డ్రగ్స్, గంజాయి, నల్ల బెల్లాన్ని, స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా నిర్వహించుకునే పార్టీల్లో మద్యం వినియోగించుకునే చోట ఎక్సైజ్ అనుమతులు తప్పని సరిగా తీసుకొని మాత్రమే నిర్వహించుకోవాలని, లేని పక్షంలో కేసులు నమోదు చేస్తామన్నారు. నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్, డ్రగ్స్, గంజాయి వినియోగించడం నేరమనీ, వినియోగదారుల ఆరోగ్యాలకు, ప్రాణాలకు హానికరంగా పరిణమించ వచ్చనీ, కాబట్టి అలాంటి వాటికి దూరంగా ఉండి, నూతన సంవత్సరానికి ఘనంగానూ, ఆహ్లాదకరంగానూ సుస్వాగతం పలకాలని అన్నారు.

# ప్రజానేత పి.జనార్ధన్ రెడ్డి గారి 18 వ వర్ధంతి

హైదరాబాద్ డిసెంబర్ 28 తెలుగు వెలుగు

ఖైరతాబాద్ చౌరస్తా లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , ప్రజానేత పి.జనార్ధన్ రెడ్డి గారి 18 వ వర్ధంతి సందర్భంగా పీజేఆర్ గారి విగ్రహానికి అర్పించిన పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకట్ స్వామి, అజారుద్దీన్ , కార్పొరేటర్ విజయ రెడ్డి, ఇతర ముఖ్య నేతలు
మంత్రి పొన్నం ప్రభాకర్
పీజేఆర్ 18 వ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పిస్తున్న. అని తెలిపారు
హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చుతూ కృష్ణ , గోదావరి జలాలు తరలించడంలో పీజేఆర్ కృషి ఎనలేనిద ని



హైదరాబాద్ ఇంచార్జి మంత్రి గా సమీక్షా సమావేశాల్లో , జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఆయన చేసిన సేవలు ,హైదరాబాద్ తాగునీటికి ఆయన పాత్ర ను గుర్తు చేసుకుంటాం అని అన్నారు
పోతిరెడ్డి పాడు దోపిడిని



తెలంగాణ ఉద్యమకారుడిగా వ్యతిరేకించార ని
కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా కార్మిక నాయకుడిగా ఎనలేని సేవ చేశారు
నగరంలో గుడిసెలను ఏర్పాటు చేయడంలో కాకా గుడిసెల వెంకట్ స్వామి కృషి చేస్తే అనేక బస్తీలు ఏర్పాటు చేయడంలో పీజేఆర్ పాత్ర మరువలేనిద ని అన్నారు

# గ్రామాలను "డిజిటల్ విలేజ్"లుగా తీర్చిదిద్దండి

**ప్రజాస్వామ్యంలో గ్రామాలు బలంగా ఉంటేనే... రాష్ట్రాలు, దేశం అభివృద్ధి**

**ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా బాధ్యతతో పని చేయండి...**

**ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సర్పంచుల సన్మానోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు**

హైదరాబాద్ డిసెంబర్ 28 తెలుగు వెలుగు



ప్రజల ముంగిటకు పౌర సేవలను చేర్చేలా గ్రామాలను "డిజిటల్ విలేజ్"లుగా తీర్చి దిద్దేందుకు కృషి చేయాలని సర్పంచులకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. టెక్నాలజీని అందిపుచ్చుకునే ప్రక్రియలో గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందన్నారు. గ్రామీణులకు మేలు చేయాలనే గొప్ప సంకల్పంతో యూపీఏ హయాంలో ప్రారంభమైన ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర పన్నుతుందన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలో కొత్తగా ఎన్నికైన సర్పంచులను ఆదివారం శంషాబాద్ లోని కేఎల్ సీసీ ఫంక్షన్ హాల్ లో ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... ప్రజాస్వామ్యంలో "గ్రామం" అనేది పునాది వంటిదని, అది బలంగా ఉంటేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి పథంలో పయనిస్తాయన్నారు. పదవీ కాలం పూర్తయ్యేలోపు, "మా సర్పంచ్ మా గ్రామాన్ని పూర్తిగా మార్చేశాడు" అని ప్రజలు చెప్పుకునేలా పని చేయాలని సర్పంచులకు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు చివరి వ్యక్తి వరకు అందేలా పారదర్శకంగా కృషి చేయాలని మార్గనిర్దేశం చేశారు. గ్రామ స్వరాజ్యానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాబోయే రోజుల్లో గ్రామ పంచాయతీలకు దండిగా నిధులు కేటాయిస్తామని స్పష్టం చేశారు. కొత్త సర్పంచులపై బృహత్తర బాధ్యత ఉందని, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య ఒక వారధిలా పని చేయాలన్నారు. గెలిచామనే గర్వంతో కాకుండా గ్రామాభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాల ఏర్పాటు లాంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గ్రామాల్లోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్వహణను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. అందరి భాగస్వామ్యంతో ఈ అయిదేళ్లలో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్ లో ఉన్న బిల్లులు రాక ఎంతో మంది సర్పంచులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. వాటిని దశల వారీగా క్లియర్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామని స్పష్టం చేశారు. దశల వారీగా సర్పంచులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందన్నారు. హుందాగా శాసనసభ సమావేశాలు నిర్వహిస్తామని, ప్రతిపక్షాల అసత్య ప్రచారాన్ని ధీటుగా తిప్పికొడతామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, వీర్లపల్లి శంకర్, గారు, రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహా రెడ్డి, వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు ధారా సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 28 తెలుగు వెలుగు



కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా కస్తూరి నరేందర్ మాట్లాడుతూ 140 సంవత్సరాల చరిత్ర కలిగిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పేద ప్రజల జీవితాలలో వెలుగులు నింపిన పార్టీ అని కొనిఆడారు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు పేద ప్రజల పక్షాన నిలుస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ అధ్యక్షుడు జితేందర్, కార్యనిర్వాహక అధ్యక్షులు కిరణ్ కుమార్, మాజీ కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, పురుషోత్తం సీనియర్ కాంగ్రెస్ నాయకులు బి రాజు, ముత్యాలు, యాలాల నరేష్, తాజుద్దీన్, సతీష్, ఇందిరా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వాసిరెడ్డి నరేష్ , రమేష్, అఖిల్ ,ఏ రాజు, ప్రవీణ్ కుమార్, శివారెడ్డి, ప్రభావతి, రవికాంత్, జగన్, శివయ్య ,సావిత్రి ,రాము, మహేష్ బాబు, మాధవి, మారుతి,కమలాకర్, ఇతర యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# నెల్లూరులో సందడిగా హ్యాపీ సండే

- ఆటపాటలతో అలరించిన చిన్నారులు
- నగర ప్రజలకు మానసిక ఉల్లాసం
- మంత్రి నారాయణ వినూత్న ఆలోచన
- ప్రతి ఆదివారం వేడుకల నిర్వహణ
- భారీగా పాల్గొన్న అధికారులు ప్రజలు



**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబర్ 28**

నెల్లూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 11వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ స్రవంతి స్కూల్ సమీపంలో ఆదివారం హ్యాపీ సండే కార్యక్రమాన్ని వినూత్నంగా నిర్వహించారు. ఈ వేడుకలకు నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన శ్రీను మ్యాజిక్ షో, మిమిక్రీ, టగ్ ఆఫ్ వార్, మ్యూజికల్ చైర్, లెమన్ స్పూన్ ఆటలతో నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు, ఆర్ఎన్ఆర్ స్కూలు విద్యార్థులు ఉత్సాహంగా గడిపారు. వేదికపై చిన్నారులు, పెద్దలు చేసిన సినీ నృత్యాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆలోచనలతో రూపొందించిన ఈ కార్యక్రమం




మంచి ఆదరణ పొందుతుందని తెలిపారు. దైనందిన జీవితంలో వారం మొత్తం చేసిన శ్రమను మర్చిపోయి ఉల్లాసంగా గడిపేందుకు హ్యాపీ సండే ఎంతో ఉపయుక్తమవుతుందని పేర్కొన్నారు. ప్రతి ఆదివారం నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఈ వేడుకలు నిర్వహించి స్థానిక ప్రజలను అలరించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ అరుణ, ప్రజా ప్రతినిధులు, అడిషనల్ కమిషనర్ హిమబిందు, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కనకాద్రి, సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ముక్కు రాధాకృష్ణ గౌడ్ కు ఘన సన్మానం

- మాతృసంస్థ ఏబీవీపీని మరువలేను
- విద్యార్థి నేతగా అలుపెరగని పోరాటాలు
- క్రమశిక్షణ దేశభక్తికి నిలయం ఏబీవీపీ
- నిరంతరం ప్రజాసేవలో ముక్కు రాధాకృష్ణ
- ఉత్సాహంగా పాల్గొన్న ఏబీవీపీ నేతలు



**నెల్లూరు, డిసెంబర్ 28**

నెల్లూరు సోమశేఖరపురంలోని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ జిల్లా కార్యాలయంలో పూర్వ ఏబీవీపీ నాయకుడు, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముక్కు రాధాకృష్ణ గౌడ్ ను ఏబీవీపీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థి దశలో ఏబీవీపీ జ్ఞానం, శీలం, ఏకత అనే నినాదానికి ఆకర్షితుడై 16 ఏళ్ల పాటు అనేక ఉద్యమాలు, పోరాటాలు చేశానని తెలిపారు. వందలాది మంది విద్యార్థులను నాయకులుగా తీర్చిదిద్దిన ఏబీవీపీని తన పనితీరును గుర్తించి అందరూ ఏబీవీపీ రాధాకృష్ణ అని పిలుచుకోవడం ఆనందంగా ఉందన్నారు.

సాధారణ కార్యకర్తగా ప్రయాణం మొదలుపెట్టి విడవలూరు బాగ్ ప్రముఖ్, నెల్లూరు రూరల్ బాగ్ ప్రముఖ్, నెల్లూరు నగర కార్యదర్శి, జిల్లా కన్వీనర్, కడప, నెల్లూరు జిల్లాల ఇంచార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, రాష్ట్ర సహాయ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించానని వివరించారు. గోడ రాతలు, వాల్ పోస్టర్లు, గుడ్డ బ్యానర్లు కట్టిన రోజులను ఎప్పటికీ మర్చిపోలేనని, క్రమశిక్షణ, దేశభక్తి అక్కడే నేర్చుకున్నానని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం లాఠీ దెబ్బలు తిని జైలు జీవితం అనుభవించానని గుర్తు చేశారు.

సేవా కార్యక్రమాల్లో భాగంగా వేలాది మందితో రక్తదానం చేయించడమే కాకుండా, శ్రమానుభవ శిబిరాల ద్వారా గ్రామాల్లో రోడ్లు వేయించామని తెలిపారు. ఉచిత కోచింగ్ నిర్వహించి వందలాది మందిని ర్యాంకర్లుగా తీర్చిదిద్ది ఉద్యోగాలు పొందేలా కృషి చేశామని, 36 జంటలకు ఆదర్శ వివాహాలు జరిపించామని పేర్కొన్నారు. ఏబీవీపీలో నేర్చుకున్న నాయకత్వ లక్షణాల వల్లే బీజేపీలో తగిన గుర్తింపు లభించిందని, మాతృసంస్థకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. ఏబీవీపీ నేతలు రవీంద్రబాబు, పోలిచర్ల ఉదయ్ కుమార్, గోపి నాయుడు, మురగ నరేష్, పరదేశి గంగాధర్, నాగినేని జగన్, మౌనిష్ రెడ్డి, రాహుల్, జస్వంత్ సింగ్ పాల్గొన్నారు.

# ఇరిగేషన్ పనులపై వైసీపీ సవాల్‌కు సిద్ధం

- వైసీపీ ఆరోపణలు నిరూపించాలి
- రేపు ఇరిగేషన్ కార్యాలయానికి రావాలి
- మీడియా సమక్షంలో పనులు చూపిస్తాం
- అవినీతిపై పోరాటం కొనసాగుతుంది
- సోమిరెడ్డి లక్ష్యం నియోజకవర్గ అభివృద్ధి




**పొదలకూరు, డిసెంబర్ 28**

టీడీపీ హయాంలో జరిగిన ఇరిగేషన్ పనులను చూపించేందుకు సిద్ధంగా ఉన్నామని, ఏ ఊరికి వస్తారో వైసీపీ నేతలే తేల్చుకోవాలని టీడీపీ మండల అధ్యక్షుడు తలచీరు మస్తాన్ బాబు, తెలుగు యువత మండల అధ్యక్షుడు వెన్నపూస రాజశేఖర్ రెడ్డి సవాల్ విసిరారు. సాగునీటి రంగంలో పనులు చేయకుండా బిల్లులు తీసుకున్నామని చేసిన ఆరోపణలను ఎదుర్కొంటూ సవాల్ స్వీకరిస్తున్నామని తెలిపారు. సోమవారం ఉదయం 11 గంటలకు పొదలకూరులోని ఇరిగేషన్ కార్యాలయం వద్ద ఉంటామని, కాకాణి గోవర్ధన్ రెడ్డి లేదా వైసీపీ నాయకులు ఏ కాలువ వద్దకు రమ్మన్నా మీడియా సమక్షంలో పనులు చూపిస్తామని పేర్కొన్నారు. గుడ్డ కాల్చి ముఖాన వేయడం కాకుండా ఆరోపణలు నిరూపించే దమ్ము ఉండాలన్నారు. వైసీపీ పాలనలో కాకాణి అవినీతిపై ఆధారాలతో పోరాడి అధికారులను సస్పెండ్ చేయించిన చరిత్ర తమదని తెలిపారు. తాము ప్రజల కోసం పనిచేసే వాళ్లమో కాదో సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలకు తెలుసన్నారు. కాకాణి పరామర్శల పేరుతో ఊళ్లలోకి వచ్చి చిచ్చుపెడుతున్నారని, ఆయన రెచ్చగొట్టినా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సూచనల మేరకు తాము అభివృద్ధి గురించే మాట్లాడతామని స్పష్టం చేశారు. ప్రభుత్వ సొమ్ము దోచేసిన వారు తమ గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని, లస్కర్ల జీతాల విషయంలో చేసిన ఆరోపణలు నిరూపించాలని డిమాండ్ చేశారు.

# నేడు కలెక్టరేట్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

- వెబ్ సైట్ ద్వారా అర్జీల నమోదు
- సమస్యల పరిష్కారానికి కలెక్టర్ పిలుపు
- వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు



**నెల్లూరు కలెక్టరేట్, డిసెంబర్ 28**

ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) సోమవారం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. అర్జీదారులు తమ ఫిర్యాదులను అధికారిక వెబ్ సైట్ ద్వారా నమోదు చేసుకోవచ్చని, వివరాల కోసం 1100 కాల్ సెంటర్ ను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమం సజావుగా సాగేందుకు సహాయకులతో కూడిన అర్జీ స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్, జిల్లా, మండల స్థాయి అధికారుల హాజరు వంటి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం కల్పించామని పేర్కొన్నారు. అర్జీదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ కోరారు.

# వైసీపీ నేత పెంచల కుమార్ ను పరామర్శించిన ఎమ్మెల్సీ

- పెంచల కుమార్ ఆరోగ్య పరిస్థితిపై ఆరా
- త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన చంద్రశేఖర్ రెడ్డి
- అండగా ఉంటామని పార్టీ నేతల భరోసా
- తడికల బజార్ లో పరామర్శించిన ఎమ్మెల్సీ
- భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు



**నెల్లూరు నగరం, డిసెంబర్ 28**

నెల్లూరు 7వ డివిజన్ తడికల బజార్ సెంటర్ లో ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి, ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న వైసీపీ ఆర్యవైశ్య విభాగం నాయకుడు రాచపూటి పెంచల కుమార్ ను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇన్ ఛార్జ్, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా పెంచల కుమార్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్సీ, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పేర్నాటి కోటేశ్వర రెడ్డి, 8వ డివిజన్ కార్పొరేటర్ కామాక్షి దేవి, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు మంచికంటి శ్రీనివాసులు, యువజన విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి చీదెళ్ల కిషన్, ఆర్యవైశ్య నాయకుడు పబ్బిశెట్టి శ్రీనివాసులు, వాణిజ్య విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఆశ్రిత్ రెడ్డి, నగర వాణిజ్య విభాగం అధ్యక్షుడు ప్రసన్న గుప్తా, నగర నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు జెమిలి శ్రీనివాసులు, వాణిజ్య విభాగం నగర కార్యదర్శి సాదు నాగార్జున, ఆర్యవైశ్య విభాగం నాయకులు పాల్గొన్నారు.

# ముఫ్తీ అబ్దుల్ వహాబ్ మృతి తీరని లోటు

- ముస్లిం సమాజానికి పెద్ద దిక్కు కోల్పోయాం
- ధార్మిక సేవలు చిరస్థాయిగా నిలుస్తాయి
- కుటుంబానికి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రగాఢ సానుభూతి



**నెల్లూరు ప్రతినిధి, డిసెంబర్ 28**

నెల్లూరు జామియా నూరుల్ హుదా అరబిక్ కళాశాల ప్రిన్సిపాల్, ప్రముఖ ఇస్లామిక్ ధార్మిక పండితులు హజ్రత్ మౌలానా ముఫ్తీ అబ్దుల్ వహాబ్ సాహబ్ మరణం ముస్లిం సమాజానికి తీరని లోటని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ముఫ్తీ అబ్దుల్ వహాబ్ మృతి పట్ల ఆయన తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి మరణంతో ముస్లిం సమాజం ఒక కుటుంబ పెద్దను కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఫ్తీ సాహెబ్ అందించిన ధార్మిక సేవలు ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. ఈ విషాద సమయంలో భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు ఆత్మ స్థైర్యం ప్రసాదించాలని వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆకాంక్షించారు.

# ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి ఘన సత్కారం

- వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యం
- నగర విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా చంద్రారెడ్డి నియామకం
- నిబద్ధత కలిగిన కార్యకర్తలకు సముచిత స్థానం
- సిటీ పార్టీ కార్యాలయంలో నేతల కోలాహలం
- భారీగా తరలివచ్చిన పార్టీ కార్యకర్తలు



**నెల్లూరు నగరం, డిసెంబర్ 28**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇంచార్జ్, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సూచనలతో నగర విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా నియమితులైన చంద్రారెడ్డి ఆదివారం 500 మంది కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్సీని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పర్వత రెడ్డి రాణా ప్రమోద్ రెడ్డిని గజమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం చంద్రారెడ్డికి ఎమ్మెల్సీ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో పార్టీలో పనిచేసే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం, గౌరవం కల్పిస్తున్నామని తెలిపారు. మొదటి నుంచి పార్టీ కోసం శ్రమిస్తున్న చంద్రారెడ్డిని నగర విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా నియమించామన్నారు. విద్యార్థుల కోసం పార్టీ చేపట్టిన అనేక కార్యక్రమాలను ఆయన విజయవంతం చేశారని కొనియాడారు. భవిష్యత్తులో చంద్రారెడ్డి మరింత ఉన్నత నాయకత్వాన్ని చేపట్టాలని



ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో విద్యార్థి విభాగాన్ని మరింత శక్తివంతంగా తయారు చేస్తామని ఎమ్మెల్సీ తెలిపారు. పార్టీ కార్యాలయంలో కార్యకర్తల ఉత్సాహంతో పండుగ వాతావరణం నెలకొందని, ఇదే ఉత్సాహంతో పనిచేసి జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిని చేసేలా ప్రతి ఒక్కరూ కష్టపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వర రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మజ్జిగ జయ కృష్ణారెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఆశ్రిత్ రెడ్డి, 9వ డివిజన్ ఇంచార్జ్ ధనుజా రెడ్డి, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేజీబీవీ తర్లుపాడును తనిఖీ చేసిన ఏపీసీ అనిల్ కుమార్

- విద్యార్థుల భద్రతలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు
- స్కూల్ నిర్వహణపై కలెక్టర్‌కు నివేదిక
- వివరాలు అడిగి తెలుసుకున్న అధికారులు

**తర్లుపాడు, డిసెంబర్ 28 :**





జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కేజీబీవీ తర్లుపాడు (కలుజువ్వలపాడు) పాఠశాలను సమగ్ర శిక్షా జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అనిల్ కుమార్ దాసరి ఆదివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో విడివిడిగా, ప్రత్యేకంగా సమావేశమై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందితో మాట్లాడి పాఠశాల నిర్వహణపై విచారించారు.

పాఠశాల నిర్వహణ, విద్యార్థుల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం జరిగినా కఠిన చర్యలు తీసుకుంటామని అనిల్ కుమార్ దాసరి హెచ్చరించారు. తనిఖీకి సంబంధించిన పూర్తి నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సుబ్బారావు, వన్ ఇన్స్టిట్యూషన్ వన్ ఆఫీసర్ ఇంచార్జ్ జ్యోత్స్న కుమారి, జీసీడీఓ హేమలత పాల్గొన్నారు.

## సంఘం శివాలయంలో కిమ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తాగునీటి సౌకర్యం

**ఆత్మకూరు (సంఘం) డిసెంబర్ 28**

ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని సంఘం మండల కేంద్రంలో ఉన్న శివాలయంలో కిమ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం త్రాగునీటి వసతిని ఏర్పాటు చేశారు. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తుల దాహార్తిని దృష్టిలో ఉంచుకొని మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసిన కిమ్స్ ఫౌండేషన్ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలుపుతూ వారి సేవలను ఆనం ప్రశంసించారు. పురాతన చరిత్ర వైభవం కలిగిన దేవాలయంలో భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున రానున్న రోజులను దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి వసంత కల్పించడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. అనంతరం శివాలయంలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారి పావని, మాజీ శాసనసభ్యులు బొల్లినేని కృష్ణయ్య వారి సోదరులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఇంచార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్ కు ఘన సన్మానం

- యాదవ ఉద్యోగుల ఆధ్వర్యంలో వేడుకలు
- మేయర్ తో కేక్ కట్ చేయించిన యాదవ ఎంప్లాయిస్ సొసైటీ
- మున్సిపల్ కార్యాలయంలో కోలాహలం

**నెల్లూరు నగరం, డిసెంబర్ 28 :**

నెల్లూరు జేమ్స్ గార్డెన్ లోని ఇంచార్జ్ మేయర్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ యాదవ ఎంప్లాయిస్ సొసైటీ (వైఈఎస్) ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ ఇంచార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ను ఘనంగా సన్మానించారు. సంస్థ వ్యవస్థాపకుడు, రాష్ట్ర అధ్యక్షుడు డి.వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు ఎన్.రవీంద్ర ఆధ్వర్యంలో 300 మందికి పైగా యాదవ ఉద్యోగులు మేయర్ చేత కేక్ కట్ చేయించారు. అనంతరం ఆయనను గజమాలతో, శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, జానకిరామ్, కోటేశ్వరరావు, సురేష్, మురళి, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, జగదీష్, గురుప్రసాద్, ఆంజనేయులు, శంకరయ్య పాల్గొన్నారు.

## ఒరిస్సా నుంచి దిగుమతిగా వచ్చిన గంజాయి పట్టివేత..

**6.300 కేజీల గంజాయి స్వాధీనం స్వాధీనం.**



**హైదరాబాద్ డిసెంబర్ 28 తెలుగు వెలుగు**

సరూర్నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని రాఘవేంద్ర భవన్ హుడా కాలనీ సమీపంలో ఒరిస్సా నుంచి గంజాయిని కొందరు వ్యక్తులు తీసుకువచ్చారనే సమాచారం మేరకు ఎస్టిఎఫ్ సి టీం సీఐ వెంకటేశ్వర్లు సిబ్బంది కలిసి దాడి నిర్వహించారు. ఈ దాడిలో 6.300 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఒరిస్సాకు చెందినటువంటి బెహన్ దూరే జగన్నాథ్ డాల్ సరోజ్ జలారి అనే ముగ్గురిని అరెస్ట్ చేసి సరూర్నగర్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు సిఐ తెలిపారు.